ప్రజాశక్తి

బుధవారం 31 జులై 2024 | 8 పేజీలు

ఎన్‌టిఆర్ | కృష్ణా

డెల్టాకు సాగర్ నుండి

10 టిఎంసిల నీరు విడుదల చేయాలి

- ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం తీర్మానం
- విజయవాడలోనే కృష్ణా యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయం ఏర్పాటు చేయాలి
- అవుట్‌సోర్సింగ్ పద్ధతిలో లస్కర్ల నియామకం
- పోలవరం, ఏలూరు కాల్వల అనుసంధానికి రూ.32.10 కోట్లతో టెండర్లు

ప్రజాశక్తి - కలెక్టరేట్ (కృష్ణా) : పట్టిసీమ నీటితోపాటు కృష్ణా నది యాజమాన్య బోర్డు ద్వారా నాగార్జునసాగర్ నుంచి 10 టిఎంసిల నీటిని డెల్టాకు విడుదల చేయాలని రాష్ట్ర ప్రభుత్వాన్ని కోరుతూ జిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం ఏకగ్రీవంగా తీర్మానించింది. అలాగే ఆంధ్రప్రదేశ్ పునర్విభజన చట్టం ప్రకారం కృష్ణానది యాజమాన్య బోర్డు ప్రధాన కార్యాలయాన్ని విజయవాడలో ఏర్పాటు చేయాలని, డెల్టాలో ఔట్సోర్సింగ్ పద్ధతిలో లస్కర్లను నియమించాలని కోరుతూ తీర్మానించింది. కృష్ణాజిల్లా సాగునీటి సలహా మండలి సమావేశం కలెక్టర్ డీకే బాలాజీ అధ్యక్షతన మంగళవారం మచిలీపట్నం కలెక్టరేట్ 'మీకోసం' హాల్లో జరిగింది. గన్నవరం నియోజకవర్గంలో పోలవరం కుడి కాల్వ 137.290 కిలో మీటరు నుండి ఏలూరు కాల్వ అనుసంధానానికి సవరించిన అంచనాల ద్వారా గన్నవరం శాసనసభ్యులు యార్లగడ్డ వెంకట్రావు అడిగిన రూ.32.10 కోట్లకు వెంటనే కొత్తగా టెండర్లు పిలవాలని సమావేశం తీర్మానించింది. జల వనరుల శాఖ ఆధ్వర్యంలో జరిగిన ఈ సమావేశంలో రాష్ట్ర గనులు, భూగర్భవనరులు, ఎక్సైజ్ శాఖ మంత్రి కొల్లు రవీంద్ర మాట్లాడుతూ కృష్ణా డెల్టాలో సాగునీటి కాల్వలు, డ్రైనేజీల్లో గుర్రపుడెక్క, తూడు తొలగింపు, డీసిల్టేషన్ పనులు ముమ్మరంగా చేపట్టి పంటలను ముంపుబారి నుండి కాపాడాలని అధికారులను ఆదేశించారు. గత ప్రభుత్వం సాగునీటి కాల్వలు, డ్రైనేజీల నిర్వహణను పూర్తిగా నిర్లక్ష్యం చేసిందన్నారు. ఈ నేపథ్యంలో సాగునీటి కొరతను పరిష్కరించేందుకు ప్రభుత్వం కృత నిశ్చయంతో ఉందన్నారు. పులిచింతలలో 40 టిఎంసిల వరకు నీటి నిల్వ సామర్థ్యం ఉండగా, ప్రస్తుతం డెడ్ స్టోరేజ్ కంటే దిగువ 0.8 టిఎంసిలకు పడిపోయిందన్నారు. ఇటువంటి పరిస్థితుల్లో కూటమి ప్రభుత్వం రాగానే తాగు సాగునీటి అవసరాల కోసం పట్టిసీమ నుండి 20 పంపులతో 7 వేల క్యూసెక్కుల వరకు నీటిని విడుదల చేశామన్నారు. అత్యవసరంగా సాగునీటి కాల్వలు, డ్రైనేజీల్లో గుర్రపుడెక్క, తూడుకాట తొలగింపు పనులకు ప్రభుత్వం నిధులు మంజూరు చేసిందన్నారు. రైతులకు అవసరమైన సాగునీటిని అందించి డెల్టాలో కాల్వల శివారు ప్రాంతాల్లోని ప్రతి ఎకరాను కాపాడాలనే దృఢ సంకల్పంతో ప్రభుత్వం ఉందన్నారు. ఈఏడాది కష్ణాడెల్టా సాగునీటి అవసరాలను తీరుస్తామన్నారు. కలెక్టర్ డీకే బాలాజీ మాట్లాడుతూ తాగునీటికి తొలి ప్రాధాన్యత ఇస్తున్నామన్నారు. సాగునీటికి మలి ప్రాధాన్యత ఇస్తామన్నారు. కాల్వలు, డ్రైనేజీల నిర్వహణ పనులను పటిష్టవంతంగా చేపట్టాలని అధికారులను ఆదేశించారు. ఈపనులను స్వయంగా పర్యవేక్షిస్తామని తెలిపారు. రైతులతో మాట్లాడుతామని, ఏవైనా తేడాలుంటే తగిన చర్యలు తీసుకుంటామన్నారు. అవనిగడ్డ, కైకలూరు, పామర్రు, పెడన శాసనసభ్యులు మండలి బుద్ధ ప్రసాద్, కామినేని శ్రీనివాస్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్ తమ తమ నియోజకవర్గాల్లో నెలకొన్న సాగునీటి సమస్యల పరిష్కారానికి వెంటనే చర్యలు తీసుకోవాలని కోరారు. సాగునీటి సంఘాల ప్రతినిధులు ఆళ్ల గోపాలకష్ణ, ఇరిగేషన్ ఎస్ఈ ప్రసాద్, జిల్లా వ్యవసాయ అధికారి ఎన్.పద్మావతి, డ్రైనేజీ, ఆర్‌డబ్ల్యుఎస్ అధికారులు పాల్గొన్నారు.

సాగునీటి సలహా మండలి సమావేశంలో మాట్లాడుతున్న మంత్రి కొల్లు రవీంద్ర, చిత్రంలో కలెక్టర్ బాలాజీ, ఎంఎల్ఎలు మండలి బుద్ధప్రసాద్, వర్ల కుమార్ రాజా, కాగిత కృష్ణ ప్రసాద్

17 మంది గంజాయి విక్రయదారుల అరెస్టు

46 కిలోల సరుకు స్వాధీనం

ప్రజాశక్తి - విజయవాడ : వివిధ గంజాయి కేసుల్లో 17 మంది నిందితులను ఎన్‌టిఆర్ జిల్లా పోలీసులు అరెస్టు చేశారు. నిందితుల వద్ద నుండి 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖర బాబు మంగళవారం కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో గంజాయి కేసుల వివరాలను వెల్లడించారు. సిపి తెలిపిన వివరాల ప్రకారం... గవర్నరుపేట, పటమట, టూటౌన్, భవానీపురం పోలీసుస్టేషన్లలో నమోదైన కేసులకు సంబంధించి యాంటీ నార్కోటిక్ సెల్, శాంతిభద్రతల విభాగం పోలీసులకు వచ్చిన సమాచారం (మిగతా 2లో)

స్వాధీనం చేసుకున్న గంజాయిని మీడియా సమావేశంలో చూపుతున్న ఎన్‌టిఆర్ జిల్లా పోలీసు కమిషనర్ ఎస్‌వి.రాజశేఖరబాబు

మానవ అక్రమ రవాణా నివారణకు ఉమ్మడి కృషి

కలెక్టర్ డాక్టర్ జి.సృజన

ప్రజాశక్తి - ఎడ్యుకేషన్ : మానవ అక్రమ రవాణా తీవ్ర నేరమని ఎన్‌టిఆర్ జిల్లా కలెక్టర్ డా. జి.సజన అన్నారు. మంగళవారం ప్రపంచ మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవం సందర్భంగా మేరీస్ స్టెల్లా కళాశాల ఆడిటోరియంలో మేరీస్ స్టెల్లా కాలేజీ మహిళా సాధికారత సెల్, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్‌బీ మహిళాభివద్ధి, శిశు సంక్షేమ శాఖ, పోలీస్ కమిషనరేట్ సంయుక్త ఆధ్వర్యంలో ప్రత్యేక కార్యక్రమం జరిగింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన కలెక్టర్ సజన మాట్లాడుతూ మానవ అక్రమ రవాణాకు పాల్పడితే చట్టపరంగా కఠిన శిక్షలు తప్పవని హెచ్చరించారు. దీనికి వ్యతిరేకంగా చేసే పోరాటంలో, ఆరోగ్యకర సమాజ నిర్మాణంలో ప్రతి ఒక్కరూ భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. బాల్యం అమూల్యం, బాలల రక్షణ మనందరి బాధ్యత అని గుర్తుచేస్తూ విద్యార్థినులు తమ జీవితాలను ఉన్నతంగా (మిగతా 2లో)

సాగునీటి కష్టాలు!

- కృష్ణాడెల్టా కాల్వలకు అరకొరగా నీరు
- సామర్థ్యం 10,717 క్యూసెక్కులు
- విడుదలవుతోంది 3,800 క్యూసెక్కులు
- నీటి వినియోగం నియంత్రణకు వారాబందీ !
- సాగర్ నీటిపైనే ఆశలు

ప్రజాశక్తి - కృష్ణాప్రతినిధి

ఖరీఫ్ సీజన్ ప్రారంభంలోనే కృష్ణాడెల్టాను సాగు నీటి కష్టాలు వెన్నాడుతున్నాయి. పట్టిసీమ ద్వారా కాల్వలకు పూర్తి సామర్థ్యంతో నీటిని విడుదల చేయడంలేదు. దీంతో ఎగువ ప్రాంతాల్లో రైతులు పంటల సాగుకు ఆయిల్ ఇంజన్ల ద్వారా నీటిని తోడుకోవాల్సి వస్తోంది. కాల్వల శివారు ప్రాంతాలకు నీరందక రైతులు అవస్థలు పడుతున్నారు. కృష్ణానదిపై ప్రకాశం బ్యారేజి ఎగువన ఉన్న ప్రాజెక్టుల్లో నీటి లభ్యత లేకపోవడంతో వారాబందీ పద్ధతిలో కాల్వలకు నీటిని విడుదల

కాల్వ పేరు	నీటి సామర్థ్యం క్యూసెక్కుల్లో	విడుదలవుతున్న నీరు క్యూసెక్కుల్లో	ఆయకట్టు ఎకరాలు (లక్షల్లో)
కెఇబి	2,000	600	1.38
బందరు	3,000	600	1.51
రైవస్	5,700	2,000	2.17
ఏలూరు	1,700	600	0.56
మొత్తం	10,717	3,800	5.62

చేసేందుకు జలవరులశాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. మరోపక్క నాగార్జున సాగర్ ప్రాజెక్టు నుంచి కృష్ణా డెల్టా ప్రాంత అవసరాలకు నీటి విడుదల చేస్తారని రైతులు ఆశలు పెట్టుకున్నారు.

వారాబందీ పద్ధతిలో కాల్వలకు నీరు !

లక్ష ఎకరాల్లో వరి సాగుకు వెయ్యి క్యూసెక్కుల నీరు అవసరం. కృష్ణాతూర్పు డెల్టాలోని నాలుగు ప్రధాన కాల్వల ద్వారా ఖరీఫ్ సీజన్లో 5 లక్షల 62 వేల ఎకరాలకు సాగునీటిని అందించాల్సి ఉంది. బందరు, ఏలూరు, రైవస్ తదితర కాల్వల రోజువారీ పూర్తిస్థాయి నీటి సామర్థ్యం 10,717 క్యూసెక్కులు కాగా, అవసరం ప్రాతిపదికగా సగటున 8 వేల క్యూసెక్కుల నీటిని విడుదల చేసేవారు. పోలవరం కాల్వకు పట్టిసీమలోని 20 పంపులను ఉపయోగించి ప్రకాశం బ్యారేజీకి 6,200 క్యూసెక్కుల నీటిని సరఫరా చేస్తున్నారు. అయితే పట్టిసీమ నుండి 3,800 క్యూసెక్కుల నీరు మాత్రమే తూర్పు డెల్టాలోని (మిగతా 2లో)

బూదవాడ సచివాలయం వద్ద ధర్నా చేస్తున్న ప్రజా సంఘాల నాయకులు

బూదవాడలో ప్రజాసంఘాల పాదయాత్ర

- సచివాలయం వద్ద ధర్నా, వినతిపత్రం అందజేత
- 'అల్ట్రాటెక్' కార్మికులు, గ్రామస్తుల సమస్యల పరిష్కారానికి డిమాండ్

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట మండలం బూదవాడలోని అల్ట్రాటెక్ సిమెంట్ ఫ్యాక్టరీ కార్మికుల సమస్యలు, బూదవాడ ప్రజల సమస్యలను పరిష్కరించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం ప్రజా సంఘాల ఆధ్వర్యాన గ్రామంలో పాదయాత్ర నిర్వహించారు. సిఐటియు, రైతు, కౌలు రైతు, వ్యవసాయ కార్మిక సంఘాలు, కెవిపిఎస్ ఆధ్వర్యాన గ్రామంలో పాదయాత్ర నిర్వహించి గ్రామ సచివాలయం వద్ద ధర్నా నిర్వహించారు. అనంతరం సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా కార్యదర్శి కోట కళ్యాణ్, కౌలురైతు సంఘం జిల్లా కార్యదర్శి చనుమోలు. సైదులు, సిఐటియు జిల్లా కార్యదర్శి కె.గోపాల్, జిల్లా నాయకులు ఎం.సోమేశ్వరరావు, కెవిపిఎస్ జిల్లా కార్యదర్శి జి.నటరాజు అల్ట్రాటెక్ ఫ్యాక్టరీలో తరుచూ ప్రమాదాలు జరుగుతున్నాయని (మిగతా 2లో)

కాల్వల్లో బోటింగ్‌కు ప్రణాళిక

విఎంసి కమిషనర్ ధ్యానచంద్ర ఆదేశం

ప్రజాశక్తి - విజయవాడ : బందరు, ఏలూరు, రైవస్ కాల్వల మధ్య ఉన్న విజయవాడ నగరానికి పర్యాటకులను ఆకర్షించే విధంగా వాటిని సుందరీకరించాలని, అందుకు అనుగుణంగా బోటింగ్ ప్రణాళికను సిద్ధం చేయాలని నగర పాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులను ఆదేశించారు. మంగళవారం ఆయన కెనాల్ బోటింగ్ రూపకల్పనకుగాను కాల్వలో ప్రయాణించి పరిశీలించారు. ఈ సందర్భంగా ధ్యానచంద్ర మాట్లాడుతూ కాల్వలకు ఇరువైపులా గ్రీనరీని పెంచి ఆహ్లాదకరమైన వాతావరణాన్ని కల్పించాలన్నారు. కెనాల్‌లో వ్యర్థాలను వేయకుండా డ్రోన్ల ద్వారా ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలన్నారు. వ్యర్థాలు వేసిన వారికి జరిమానా విధించాలని ఆదేశించారు. కాల్వల్లో ప్రవహించే నీటిని చుట్టుపక్కల ప్రాంతాల గ్రామ ప్రజలు తాగునీటికి ఉపయోగిస్తున్నందున నీరు కలుషితం కాకుండా చూడాలన్నారు. నగర పరిధిలోనే నీటిపై ఫ్లోటింగ్ పైపులను ఏర్పాటుచేసి వ్యర్థాలు వాటిని దాటి పోనీయకుండా నెట్లను అమర్చాలని, కన్వేయర్ బెల్ట్ సహాయంతో వ్యర్థాలను బయటకు తెచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. ఈకార్యక్రమంలో అడిషనల్ కమిషనర్ (ప్రాజెక్ట్) కె.వి.సత్యవతి బయాలజిస్ట్ సూర్యకుమార్ పాల్గొన్నారు.

ప్రధాన సెంటర్లలో వెలగని హైమాస్ట్ లైట్లు

చీకట్లో రాకపోకలకు భయపడుతున్న ప్రజలు

ప్రజాశక్తి - విజయవాడ : నగరంలో ప్రధాన సెంటర్లలో ఉన్న హైమాస్ట్ లైట్లు పలు ప్రాంతాల్లో వెలగడంలేదు. దీంతో ప్రజలు తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు. రాత్రి సమయంలో ప్రయాణించాలంటే భయపడాల్సి వస్తోంది. అంతేగాక అర్ధరాత్రి సమయాల్లో గంజాయి, బ్లేడ్ బ్యాచ్ ముఠాలు సంచరిస్తుండడంతో ప్రజలు భయభ్రాంతులకు గురవుతున్నారు. ముత్యాలంపాడులోని గవర్నమెంట్ ప్రెస్ సమీపంలోని డాక్టర్ బి.ఆర్.అంబేద్కర్ విగ్రహం వద్ద గల హైమాస్ట్ లైట్లు, జింఖానా గ్రౌండ్స్ బాబు జగజీవన్‌రావ్ విగ్రహం వద్ద గల హైమాస్ట్ లైట్లు గత కొన్ని రోజులుగా వెలగడంలేదు. ఈ హైమాస్ట్‌కు ఆరు లైట్లు అమర్చి ఉంటాయి. కానీ ఏ ఒక్కలైటూ వెలగడంలేదు. ఒకటి రెండు లైట్లు డిమ్ముగా వెలుగుతున్నట్లు కనిపించినా చీకటిగానే ఉంటోంది. దీంతో ప్రజలు, వాహనదారులు రాకపోకలు సాగించేందుకు ఇబ్బంది పడాల్సి వస్తోంది. ముఖ్యంగా మహిళలు, యువతులు చీకట్లో బటయకు రావడానికి భయపడుతున్నారు. నగర పాలక సంస్థ అధికారులు హైమాస్ట్ లైట్లు వెలిగేలా చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుతున్నారు.

ముత్యాలంపాడు గవర్నమెంట్ ప్రెస్ వద్ద వెలగని హైమాస్ట్ లైట్లు

జింఖానా గ్రౌండ్స్ వద్ద వెలగని హైమాస్ట్ లైట్లు

రాష్ట్రస్థాయి తైక్వాండో పోటీలకు 'అమలి' విద్యార్థులు ఎంపిక

ప్రజాశక్తి - విజయవాడ : ఈనెల 28న నగరంలోని లయోలా కళాశాలలో జరిగిన జిల్లా స్థాయి తైక్వాండో పోటీల్లో పలు పతకాలు సాధించిన సత్యనారాయణపురం ముత్యాలంపాడులోని అమలి ఇంగ్లీషు మీడియం స్కూల్ విద్యార్థులు రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారు. అమలి స్కూల్ విద్యార్థులు అండర్ - 11, అండర్ - 14, అండర్ - 17 విభాగాల్లో పాల్గొని పలు పతకాలను సాధించి ఆగస్టు 2, 3, 4 తేదీల్లో అనంతపురంలో జరిగే రాష్ట్ర స్థాయి పోటీలకు ఎంపికయ్యారని స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యకుమారి తెలిపారు. పాఠశాల విద్యార్థి జి.యోగ్యశ్రీ అండర్ - 11 బాలికలు 26 కిలోల విభాగంలో బంగారు పతకం, పూమ్‌సే ఇండివిడ్యువల్, పెయిర్ విభాగాల్లో రజత పతకాలు, గ్రూప్ విభాగంలో బంగారు పతకం సాధించింది. అలాగే జి.లియ సోనల్ 41 కిలోలకుపైగా విభాగంలో బంగారు పతకం, పూమ్‌సే గ్రూప్ విభాగంలో రజత పతకం, షేక్ అమీనా 26 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించారు. అండర్ - 11 బాలుర విభాగంలో జి.మౌనిష్ 29 కిలో విభాగంలో కాంస్య పతకం, పూమ్‌సే పెయిర్ విభాగంలో రజత పతకం, అండర్ - 17 విభాగంలో ఎ.శ్రీహాస్య 63-69 కిలోల విభాగంలో బంగారు పతకం, పూమ్‌సే గ్రూప్ విభాగంలో బంగారు పతకం, ఇండివిడ్యువల్ విభాగంలో కాంస్య పతకం, ఎస్.కార్తిక దుర్గ 48 కిలోల విభాగంలో బంగారు పతకం సాధించినట్లు తెలిపారు. పతకాలు సాధించిన విద్యార్థులను, కోచ్ ఎ.అంకమరావు, స్కూల్ పిఇటి అర్జా వెంకటేశ్వరరావులను ప్రిన్సిపాల్ రాజ్యకుమారి అభినందించారు.

పతకాలు సాధించిన విద్యార్థులను అభినందిస్తున్న అమలి స్కూల్ ప్రిన్సిపాల్ రాజ్యకుమారి

మొదటిపేజీ తరువాయి

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న కలెక్టర్ డాక్టర్ జి.సృజన

మానవ అక్రమ రవాణా నివారణకు ఉమ్మడి కృషి

తీర్చిదిద్దుకోవడానికి అనుసరించాల్సిన మార్గాలపై జిల్లా మహిళాభివృద్ధి, శిశు సంక్షేమ అధికారి జి.ఉమాదేవి, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ డైరెక్టర్ బీఎస్ కోటేశ్వరరావు, మేరీస్ స్టెల్లా కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్ తదితరులు మార్గనిర్దేశం చేశారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక దినోత్సవ ప్రత్యేక పోస్టర్లను ఆవిష్కరించారు. చైల్డ్ లైన్ (1098), డయల్ 100/112 (పోలీస్), ఉమెన్ హెల్ప్‌లైన్ (181)పైనా అవగాహన కల్పించారు. మానవ అక్రమ రవాణా వ్యతిరేక పోరాటంలో భాగస్వాములమవుతామంటూ ప్రతిజ్ఞ చేయించారు. ఈకార్యక్రమంలో మేరీస్ స్టెల్లా కరస్పాండెంట్ సిస్టర్ లీనా క్వాడ్రస్, ఇన్‌ఛార్జ్ ప్రిన్సిపల్ డా. సిస్టర్ రేఖ, మహిళా సాధికారత సెల్ కోఆర్డినేటర్ డా. వీఎస్ మంగాదేవి, దిశ మహిళా పోలీస్ స్టేషన్ అధికారి అనూష, ఫోరం ఫర్ చైల్డ్ రైట్స్ జిల్లా కోఆర్డినేటర్ అరవా రమేష్, బర్డ్స్ ఆర్గనైజేషన్ సెక్రటరీ కె.ప్రకాష్ కుమార్ తదితరులు హాజరయ్యారు.

సాగునీటి కష్టాలు

ప్రధాన కాల్వలకు విడుదల చేస్తున్నారు. ఉన్న నీటినే పొదుపుగా వినియోగించేందుకు జలవనరుల శాఖ ప్రణాళికలు రూపొందిస్తోంది. దీనిలో భాగంగానే త్వరలో వారాబందీ పద్ధతిలో ఎగువ, దిగువ ప్రాంతాలకు నీటిని విడుదల చేయడానికి కసరత్తు చేస్తోంది.

కాల్వల్లో తగ్గిపోయిన నీటి మట్టాలు

బ్యారేజీ నుంచి తగిన మొత్తంలో నీరు విడుదలవ్వకపోవడంతో కాల్వల్లో నీటి మట్టాలు పడిపోయాయి. దీంతో ఎగువ ప్రాంతాల్లోని పొలాలకు నీరెక్కడం లేదు. పంటల సాగుకు ఆయిల్ ఇంజన్లను ఉపయోగిస్తున్నారు. ఎగువ ప్రాంతాల రైతులకు ఒక ఎకరంలో విరినాట్లు వేయడానికి డీజిల్‌కు రూ.1000 అదనపు భారం పడుతోంది. దిగువ ప్రాంతాల్లోని కాల్వల్లో నీటి జాడ కనిపించడం లేదు. దివి తాలూకా, బంటుమిల్లి, గన్నవరం, గుడివాడ తదితర ప్రాంతాల్లోని శివారు పంట భూములకు సాగునీరు అందడం లేదు.

సాగర్ నీటిపైనే ఆశలు

ప్రకాశం బ్యారేజికి ఎగువన ఉన్న పులిచింతల ప్రాజెక్టులో కనీస నీటి నిల్వ లేదు. ఎగువ ప్రాంతాల్లోని శ్రీశైలంలో నీరు మరో రెండు రోజుల్లో పూర్తి స్థాయికి చేరుకుంటోంది. ఇప్పటికే శ్రీశైలం నుంచి విద్యుత్ సరఫరా అవసరాలకు నీటిని సాగర్‌కు విడుదల చేస్తున్నారు. ఈ క్రమంలోనే కృష్ణాడెల్టాలోని పంటల సాగు, సంరక్షణకు సాగర్ నుంచి 10 టిఎంసిలు తీసుకోవాల్సి ఉంటుందని జలవనరుల శాఖ చెబుతోంది. ఈ మేరకు కృష్ణా నీటి యాజమాన్య బోర్డుకు అవసరాలను చెప్పి నీటి విడుదలకు ప్రభుత్వం కృషి చేయాల్సి ఉంది.

బూదవాడలో ప్రజాసంఘాల పాదయాత్ర

అన్నారు. ఈప్రమాదాల్లో అనేక మంది కార్మికులు చనిపోతున్నారని, క్షతగాత్రులవుతున్నారని అన్నారు. చట్టప్రకారం కార్మికుల కుటుంబ సభ్యులకు వైద్యం, పిల్లలకు విద్య అందించడంలేదన్నారు. ప్రమాదాలు జరగకుండా చర్యలు తీసుకోవడంలేదని విమర్శించారు. ప్రమాదాలు సంభవించినప్పుడు పరిహారం తదితర అంశాలను యాజమాన్యం విస్మరిస్తోందన్నారు. ఫ్యాక్టరీ ఉన్న బూదవాడ గ్రామ పరిసర ప్రాంతాల్లో ఏరకమైన సామాజిక బాధ్యతలను యాజమాన్యం నెరవేర్చడంలేదని విమర్శించారు. పాదయాత్రలో గ్రామస్తులతో మాట్లాడి వారి సమస్యలు తెలుసుకున్నట్లు వివరించారు. రాష్ట్ర ప్రభుత్వం ఆగ్రామానికి నిధులు కేటాయించి అభివృద్ధి చేయాలని కోరారు. అనంతరం నేతలు సచివాలయంలో వినతిపత్రం అందజేశారు. ప్రమాదంలో మరణించిన కార్మికుల కుటుంబాలకు యాజమాన్యం కోటి రూపాయలు, గాయపడిన కార్మికులకు రూ.50 లక్షల పరిహారం చెల్లించాలని, గాయపడిన కార్మికులు పూర్తిగా కోలుకునే వరకు మెరుగైన వైద్య సదుపాయం కల్పించాలని, పర్మినెంట్, కాంట్రాక్ట్ కార్మికులకు సిమెంట్ బోర్డు నిర్ణయం మేరకు రూ.41,016 వేతనం చెల్లించాలని వినతిపత్రంలో పేర్కొన్నారు. చట్టప్రకారం ఫ్యాక్టరీలో ప్రతి ఆరు నెలలకు సేఫ్టీ ఆడిట్ నిర్వహించాలని, గతంలో ప్రమాదాలు జరిగినప్పుడు ఇచ్చిన హామీలను నెరవేర్చాలని, జగ్గయ్యపేటలో 100 పడకల ప్రభుత్వాస్పత్రిని, బర్న్ వార్డును నిర్మించాలని కోరారు. చుట్టుపక్కల గ్రామాల్లోని యువకులు, మహిళలకు ఫ్యాక్టరీలో ఉద్యోగాలు, ఉపాధి కల్పించాలని, గ్రామాల్లో రోడ్లు నిర్మించాలని, శుద్ధిచేసిన తాగునీటిని ఇంటింటికీ కుళాయి ద్వారా ఉచితంగా సరఫరా చేయాలని, రాత్రి సమయంలో ఫ్యాక్టరీ వ్యర్థాలను గ్రామాలపై వదలడాన్ని నిలుపుదల చేయాలని విజ్ఞప్తి చేశారు. అలా వదిలితే శిక్షార్హం చేసి ఫ్యాక్టరీని తరలించాలని, ఫ్యాక్టరీ యాజమాన్యం చుట్టుపక్కల గ్రామాల ప్రజలకు ఉచితంగా వైద్యం, పిల్లలకు ఉచిత విద్య అందించాలని, సిఎస్ఆర్ నిధులను వెచ్చించి బూదవాడను అభివృద్ధి చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో ప్రజాసంఘాల నాయకులు రామనాథం, షేక్ గౌస్‌మియా, లింగారావు, కోట కృష్ణ, వివి రాంప్రసాద్, రావెళ్ళ శేషు, బి.రాము, భాస్కర్, బాలు పాల్గొన్నారు.

17 మంది గంజాయి విక్రయదారుల అరెస్టు

మేరకు మంగళవారం విజయవాడ నగరంలోని వివిధ ప్రదేశాల్లో అనుమానంగా తిరుగుతున్న 17 మందిని అదుపులోకి తీసుకుని విచారించారు. వారి వద్ద నుండి సుమారు 46 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకుని అరెస్ట్ చేశారు. విజయవాడ అయోధ్యనగర్‌కు చెందిన రౌడీషీటర్ మల్లపోలు శివ నాగ మహేష్, సత్యనారాయణపురంనకు చెందిన ధూళి వెంకటేష్, సింగ్‌నగర్‌కు చెందిన జజ్జవరం నరేష్ అలియాస్ మెకానిక్ నరేష్, క్రీస్తురాజపురం ప్రాంతానికి చెందిన శీలం చరణ్, కొత్తపేటకు చెందిన పిల్లా సాయి కుమార్ అలియాస్ కలుపుకొట్టు నాని, జక్కంపూడికి చెందిన కుంటముల్ పవన్ కళ్యాణ్, చిట్టినగర్‌కు చెందిన ఒక జువెనల్, కృష్ణా జిల్లా పెనమలూరుకు చెందిన వానం అరవింద్ అలియాస్ ఆర్వి, సయ్యద్ అలీం అలియాస్ అలీ, రౌడీషీటర్ కొమ్మూరు సాయి కిరణ్, కోట నాగ దుర్గా ప్రసాద్, ఒక జువెనల్, ఏలూరు జిల్లా మండవల్లికి చెందిన కొండూరి సాయి బాబు అలియాస్ సాయి, కమ్మగంటి నిఖిల్, విశాఖపట్నం జిల్లా కొయ్యూరు మండలం డౌనూరుకు చెందిన పోలేజ్ సాయి, గుమ్మడివారిపాలెంనకు చెందిన కాకాని దేవరాజు అలియాస్ పండు, గుంటూరు జిల్లా మంగళగిరికి చెందిన దిన్నకుర్తి వెంకరాజ అలియాస్ నానిలను అరెస్ట్ చేశారు. వీరంతా వేర్వేరు మార్గాల ద్వారా విశాఖపట్నం ఏజెన్సీ గ్రామాల్లో గంజాయిని అక్రమంగా కొనుగోలు చేసి విజయవాడలో పలు ప్రాంతాల్లో విక్రయించి సొమ్ము చేసుకుంటున్నారు. ఇంకా పలు గంజాయి కేసుల్లో నిందితులైన మరికొందరు పరారీ ఉన్నారు. గంజాయి సాగు, మత్తుపదార్థాల రవాణా, విక్రయం, సేవించడం వంటి వాటికి సంబంధించిన సమాచారం తెలిస్తే 9121162475 నెంబరు సెల్‌కుగానీ, antinarcotic-cell@vza.appolice.gov.in మెయిల్‌కుగానీ తెలియజేయాలని పోలీసు కమిషనర్ కోరారు. సమాచారం అందించిన వారి వివరాలను గోప్యంగా ఉంచుతామని పేర్కొన్నారు.

నగరంలో సైన్ బోర్డులు పెట్టండి

ప్రజాశక్తి - విజయవాడ : విఎంసి కల్పించిన వసతులను ప్రజలు సులువుగా తెలుసుకునేందుకు నగరంలో సైన్ బోర్డులను ఏర్పాటు చేయాలని నగరపాలక సంస్థ కమిషనర్ ధ్యానచంద్ర అధికారులకు ఆదేశాలు ఇచ్చారు. మంగళవారం ఉదయం ఎంజీ రోడ్, పటమట, పర్యటించి క్షేత్రస్థాయిలో పరిశీలించారు. ఇందిరాగాంధీ మున్సిపల్ స్టేడియం సందర్శించి ఆగస్టు 15న స్వాతంత్ర దినోత్సవ వేడుకలకు తీసుకోవాల్సిన చర్యలను సమీక్షించారు.

10వ తరగతి మార్కులిస్ట్ పోయినది

వీరులపాడు మండలం, జుజ్జూరు గ్రామానికి చెందిన షేక్ తాజుద్దీన్ తండ్రి: జానీ, డోర్ నెం. 6-23, జుజ్జూరు గ్రామంలో నివాసం వుంటున్నాను. నేను జిల్లా పరిషత్ పాఠశాలలో 2016 పబ్లిక్ పరీక్షలకు హాజరయ్యాను. హాల్‌టికెట్ నెంబర్ 1612132571. హాల్‌టికెట్ నెంబర్ గల 10వ తరగతి పాసైన మార్కు లిస్టు 12-5-2024న బైక్‌పై నా ఇంటి నుండి మెయిన్‌రోడ్డుకు జిరాక్సు కాపీల నిమిత్తం వెళుచుండగా మార్గమధ్యలో నా సర్టిఫికెట్స్ వున్న కవరు పడిపోయినది. పైన తెలిపిన పదో తరగతి సర్టిఫికెట్స్ ఎవరికైనా దొరికినచో ఈ క్రింది ఫోన్ నెంబర్‌కు తెలుపగలరు.

షేక్ తాజుద్దీన్,
జుజ్జూరు గ్రామం, వీరులపాడు మండలం,
ఎన్‌టిఆర్ జిల్లా. సెల్ : 9398834855

WANTED

APTRANSCO, OFC GANG TELECOM CIRCLE, VIJAYAWADA ZONE నందు ఔట్‌సోర్సింగ్ ప్రాతిపదికన పనిచేయుటకు Skilled Workers కావలెను.
Qualification : ITI, Age : 18-35 Years.
అనుభవం : 400KV/220 KV/132 KV Towers ఎక్కలిగే సామర్థ్యం ఉండాలి.
క్యాటగిరిలు :OC(w)-1, SC-1, OC-1, BC-B-1
ఆసక్తి కలిగిన వారు మీ బయోడేటా మరియు సర్టిఫికేట్స్ APTS Office, VIJAYAWADA నందు ఉంచిన Sealed Box నందు 14 రోజుల లోపు వెయ్యగలరు.
వివరాలకు :
C.BOYAZU, Contractor, Kadapa.
Cell: 9160438807

కేంద్ర బడ్జెట్‌పై టిడ్కో కాలనీలో నిరసన

ప్రజాశక్తి-గుడివాడ : కేంద్ర ప్రభుత్వ బడ్జెట్ పై పేదలకు, రైతులకు, కార్మికులకు జరిగిన అన్యాయంపై టిడ్కో కాలనీ అభివృద్ధి కమిటీ ఆధ్వర్యంలో నిరసన కార్యక్రమం జరిగింది. టిడ్కో కాలనీలోని వైఎస్ఆర్ బొమ్మ ఎదురు సందులోని బి.బ్లాక్స్ వద్ద టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ ఆధ్వర్యంలో సోమవారం జరిగిన ధర్నాలో టిడ్కో కాలనీ అభివద్ధి కమిటీ కార్యదర్శి బసవ అరుణ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ నిరుద్యోగలకు ఉపాధి చూపించే విధంగా లేదని రైతులను ఆదుకునే విధంగా లేదన్నారు. ఆహార సబ్సిడీ తగ్గించారని, ఉపాధి హామీ నిధులకు కోత పెట్టారని, పట్టణాల్లో ఉపాధి హామీ పథకం ఊసే లేదని విమర్శించారు. ఈ కార్యక్రమంలో టిడ్కో కాలనీ ఉపాధ్యక్షులు రాణిమేకల శివరాం ప్రసాద్, కమిటీ సభ్యులు వంకినేని రంగారావు, బక్క నాగేశ్వరరావు, షరీఫ్ దుర్గారావు, షేక్ సుబాని, దాసరి వెంకటేశ్వరరావు, ఎస్.నాగరాజు, సహాయ కార్యదర్శి మూడెడ్ల చిన్నమ్ములు పాల్గొన్నారు.

వంద మందికి అన్నదానం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక లయన్స్ సేవా భవనంలో అట్లూరి స్వర్ణకుమారి జ్ఞాపకార్థం ఆమె భర్త అట్లూరి దిలీప్ సహకారంతో లయన్స్ క్లబ్ ఆధ్వర్యంలో వంద మంది నిరుపేదలకు అన్నదాన కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించినట్లు లయన్స్ క్లబ్ అధ్యక్షురాలు నిమ్మగడ్డ శశికళ తెలిపారు. ఈ కార్యక్రమంలో లయన్స్ ప్రముఖులు వైపిసి ప్రసాద్, లయన్స్ క్లబ్ సభ్యులు జంగం మోహన్ రావు, వి రవీంద్ర, వి సుబ్బారావు, సిహెచ్ రాజా, ఎస్ పరంధామయ్య, పి విజయ్, సిహెచ్ బాలాజీ, వై నాగేశ్వరరావు, గ్యాస్ సుబ్రహ్మణ్యేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

36వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్

ప్రజాశక్తి-గుడివాడ : స్టేడియం వాకర్స్ క్లబ్ ఆధ్యర్యంలో మంగళవారం ఎమ్మెల్యే వెనిగండ్ల రాము పిలుపు మేరకు ఐ లవ్ గుడివాడలో భాగంగా స్థానిక 36వ వార్డులో క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో క్లబ్ ఫౌండర్ అధ్యక్షుడు లోయ ఈశ్వర వెంకటేశ్వరరావు, చార్టెడ్ కార్యదర్శి వంగపండు బ్రహ్మాజీ, కోశాధికారి కొమరవోలు రామకృష్ణ, సభ్యులు మున్నలూరి రామకష్ణ, లింగం చిట్టిబాబు, చందన లీలాశ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

చేతుల పరిశుభ్రతపై అవగాహన

ప్రజాశక్తి-గుడివాడ

స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ పాఠశాలలో మంగళవారం గ్రామాల, సర్వ్ స్వచ్ఛంద సంస్థల సంయుక్త ఆధ్వర్యంలో గుడివాడ రెవిన్యూ డివిజన్లోని ఐదు మండలాలకు చెందిన ప్రభుత్వ పాఠశాలల్లోని ఎన్.ఎస్ ఉపాధ్యాయులకు డెటాల్ స్వస్త్ ఇండియా పేరుతో విద్యార్థుల వ్యక్తిగత పరిశుభ్రతపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ మున్సిపల్ చైర్మన్ యలవర్తి శ్రీనివాసరావు ముఖ్యఅతిథిగా పాల్గొని విద్యార్థులకు హ్యాండ్ వాష్‌పై అవగాహన కల్పించేందుకు కషి చేస్తున్న స్వచ్ఛంద సంస్థలను అభినందించారు. ఈ కార్యక్రమంలో ఎంఈఓ 2-బాలాజీ, ప్రోగ్రాం కోఆర్డినేటర్ నళిని, ఇంటర్నేషనల్ ఖో-ఖో రిఫరీ మడక ప్రసాద్, పాఠశాల హెచ్.ఎం రాణి తదితరులు పాల్గొన్నారు.

లింగ నిర్ధారణ చట్టరీత్యా నేరం

డిఎంహెచ్ఒ గీతాబాయి

ప్రజాశక్తి-గుడివాడ: జిల్లాలో లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టంను పటిష్టంగా అమలు చేయడం జరుగుతుందని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణీ జి గీతాబాయి అన్నారు. మంగళవారం స్థానిక హోమియోపతి రీజినల్ రీసెర్చ ఇనిస్టిట్యూట్‌లోని స్కాన్ సెంటర్, రమేష్ ఆసుపత్రిలోని స్కానింగ్ కేంద్రాల రెన్యువల్ నిమిత్తము జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిణి గీతాబాయి సందర్శించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జిల్లాలోని అన్ని స్కానింగ్ కేంద్రాలను తప్పనిసరిగా పిసిపిఎన్డిటి చట్టం పరిధిలో నమోదు చేయాలన్నారు. ఎవరైనా లింగ నిర్ధారణ ఎంపిక నిషేధ చట్టాన్ని ఉల్లంఘించినట్లయితే వారిపై చట్టరీత్యా తగిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు. అవసరమైతే ఐఎంఎ గుర్తింపును కూడా రద్దు చేయడం జరుగుతుందని, ముఖ్యంగా జిల్లాలో తక్కువ లింగ నిష్పత్తి గల ప్రాంతాలను గుర్తించి క్షేత్రస్థాయి సిబ్బంది ద్వారా ప్రజలలో అవగాహన కల్పించటం జరుగుతుందన్నారు. స్కానింగ్ కేంద్రాలకు సంబంధించిన అనుమతులన్నీ

స్కానింగ్ సెంటర్‌ను పరిశీలిస్తున్న డిఎంహెచ్ఒ

కచ్చితంగా ఉండాలన్నారు. స్కానింగ్ కేంద్రాల వద్దకు గర్భవతులు అనుమతిని తీసుకొని మాత్రమే స్కానింగ్ నిర్వహించాలన్నారు. గర్భవతులు వారి సంబంధీకులు స్కానింగ్ కేంద్రాలకు వెళ్లి ఆడ, మగ అని తెలుసుకోవడం నేరమన్నారు. రాష్ట్ర ఆరోగ్య కమిషనర్, కుటుంబ సంక్షేమ శాఖ ఆదేశానుసారం జిల్లాలో ఉన్న వైద్యశాల లు, నర్సింగ్ హెూమ్స్, పాలి క్లినిక్స్, డెంటల్ క్లినిక్స్, లాబోరేటరీలు, ఫిజియోథెరపీ క్లినిక్స్, తప్పనిసరిగా ఆంధ్రప్రదేశ్ వైద్య మరియు క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్ చట్టం -2002 పరిధిలో నమోదు చేయలన్నారు. సంస్థలని తప్పనిసరిగా క్లినికల్ ఎస్టాబ్లిష్మెంట్.ఏపీజిఓవి.ఇన్‌లో ఆన్లైన్ పోర్టల్ ద్వారా నమోదు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో ఆరోగ్య విద్యా బోధకుడు బి.రాజేంద్రకుమార్ పాల్గొన్నారు.

మధ్యాహ్న భోజన కార్మికుల సమస్యలు పరిష్కరించాలి

ప్రజాశక్తి-ఉంగుటూరు: మధ్యాహ్న భోజన పథకం నిర్వహణలో చేసిన మార్పులకు అనుగుణంగా మెనూ ఛార్జీలు పెంచాలని మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం (సిఐటియు) జిల్లా కార్యదర్శి గండికోట సమ్మక్క అన్నారు. మంగళవారం ఉంగుటూరు మండల మధ్యాహ్న భోజన పథకం కార్మిక సంఘం జనరల్ బాడీ సమావేశం మానికొండ సూర్యావతి కార్యాలయంలో సంఘం అధ్యక్షురాలు సిహెచ్ లక్ష్మీ అధ్యక్షతన జరిగింది. సమ్మక్క మాట్లాడుతూ రాష్ట్రంలో నూతనంగా ఏర్పాటు కాబడిన కూటమి ప్రభుత్వం మధ్యాహ్న భోజన పథకానికి డొక్కా సీతమ్మ మధ్యాహ్న భోజన పథకంగా పేరు మార్చడంతో పాటు మెనూలో కూడా కొన్ని మార్పులు చేసిందని అన్నారు. మార్పులను తాము స్వాగతిస్తున్నామని అయితే మార్పులకు అనుగుణంగా మెనూ చార్జీలు ఒక్కొక్కరికి రూ.20 చెల్లించాలని కోరారు. వంట పాత్రలు కొన్ని పాఠశాలల్లో కార్మికులే కొనుగోలు చేసి వంట చేస్తున్నారని వంటకు కావలసిన అన్ని రకాల పాత్రలు ప్రభుత్వం సరఫరా చేయాలని కోరారు. పెరుగుతున్న నిత్యావసర ధరలకు అనుగుణంగా కార్మికులకు ఇచ్చే గౌరవ వేతనం పెంచాలని, వంట నిర్వహణకు అవసరమైన గ్యాస్ సిలిండర్లను, కందిపప్పు, చింతపండు పామాయిల్ తదితర సరుకులు సివిల్ సప్లై ద్వారా సరఫరా చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు మండల కార్యదర్శి కడవకొల్లు రామరాజు, సంఘం కార్యదర్శి కోటేశ్వరి, ఉపాధ్యక్షురాలు మహభూబీ, కౌలు రైతు సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు టివి లక్ష్మణస్వామి, వ్యవసాయ కార్మిక సంఘం మండల కార్యదర్శి అజ్మీరా వెంకటేశ్వరరావు పాల్గొన్నారు.

ఉచిత గుండె కేన్సర్ నిర్ధారణ పరీక్షలు

ప్రజాశక్తి-అవనిగడ్డ: కేన్సర్ వ్యాధిగ్రస్తులకు తొలి దశలోనే పరీక్షలు చేయించి వారిని కాపాడేందుకు రాష్ట్ర ప్రభుత్వం ఇంటింటికి కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టబోతున్నట్లు అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ తెలిపారు మంగళవారం నాగాయలంకలోని శ్రీ కన్యకా పరమేశ్వరి ఆర్యవైశ్య కళ్యాణ మండపంలో సుదర్శన్ మానవతా సేవా సంస్థ ఆధ్వర్యంలో మంగళవారం మణిపాల్ సూపర్ స్పెషాలిటీ హాస్పిటల్ వారి సహకారంతో ఉచిత గుండె కేన్సర్ నిర్ధారణ పరీక్షల మెగా వైద్య శిబిరం నిర్వహించారు. శిబిరాన్ని ఆయన ప్రారంభించి మాట్లాడుతూ రాష్ట్రంలోనూ కేన్సర్ సెంటర్ ఏర్పాటు చేయాలని నందమూరి బసవతారకం ట్రస్ట్ చైర్మన్ బాలకృష్ణ ఆలోచన చేస్తున్నట్లు చెప్పారు.రాష్ట్రంలో ఆగస్టు 15 నుంచి ఇంటింటికి కేన్సర్ స్క్రీనింగ్ కార్యక్రమాన్ని చేపట్టినట్లు తెలిపారు. ఇందుకోసం దాదాపుగా రూ.680 కోట్లు నిధులు కేటాయించినట్లు తెలిపారు. ఈ సందర్భంగా సుదర్శి మా నవతా సేవా సంస్థ నిర్వాహకులు తలసిల రఘు

శేఖం, కనిగంటి నారాయణ సేవలను ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో ఏఎంసీ మాజీ చైర్మన్ మండవ బాలవర్ధనరావు, టిడిపి జిల్లా మహిళా అధ్యక్షురాలు కలసిల స్వర్ణలత, ఉపసర్పంచ్ తలసిల నాని, తాసిల్దార్ ఎం హరినాథ్, టిడిపి జనసేన నాయకులు గుడివాక శేషుబాబు, వర్రే రాంబాబు, బండిరెడ్డి హరి పాల్గొన్నారు.

ఆర్ఎంపిలు ప్రాథమిక వైద్యమే చేయాలి

మెడికల్ ఆఫీసర్ సుదర్శన్‌బాబు

ప్రజాశక్తి-గుడివాడ: ఆర్ఎంపీ వైద్యులు పరిధి మేరకు ప్రాథమిక వైద్యం చేయాలని గుడివాడ ఏరియా హాస్పిటల్ పిపి యూనిట్ మెడికల్ ఆఫీసర్ సి సుదర్శన్‌బాబు పేర్కొన్నారు. మంగళవారం స్థానిక ఎన్‌జివో హోమ్‌లో ఏపిఆర్ జేఏసీ ఆధ్వర్యంలో ఫెంపా ఫెడరేషన్ ఆదేశాల మేరకు ఆర్ఎంపిడబ్ల్యూఏ కష్ణాజిల్లా గుడివాడ ఏరియా వైద్యులకు డాక్టర్ సుదర్శనబాబు ప్రథమ చికిత్సపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఏ వ్యాధికైనా ముందుగా యాంటీబయాటిక్స్ వాడాల్సిన అవసరం లేదన్నారు. వైద్యం మొదటి మెట్టుతోనే ప్రారంభించలన్నారు. ప్రాథమిక వైద్యం అనంతరం రోగి కోలుకోవటంలో అవసరాన్ని బట్టి ఏరియా ప్రభుత్వ వైద్యశాలలకు పంపాలన్నారు. అధిక వైద్యం చేసి కష్టాలు తెచ్చుకోరాదని హితవు పలికారు. ఈ కార్యక్రమానికి సాగిరాజు ఉదయ భాస్కర్ రాజు అధ్యక్షత వహించారు. ఈ కార్యక్రమంలో డా॥ ఎంఎస్ రాజు, పి నాగేంద్రం, ఫెడరేషన్ సభ్యులు నండూరి ఉమాశంకర్, జిల్లా ఆర్ఎంపి నాయకులు కోలా వెంకటేశ్వరరావు, ఆర్ఎంపిలు పాల్గొన్నారు.

సభలో మాట్లాడుతున్న మెడికల్ ఆఫీసర్ సుదర్శన్‌బాబు

ఖోఖోలో గుడివాడ క్రీడాకారుల ప్రతిభ

ప్రజాశక్తి-గుడివాడ : జాతీయ స్థాయి ఖోఖో పోటీల్లో ప్రతిభ చూపిన గుడివాడ క్రీడాకారులు రజత పతకాలను సాధించడం అభినందనీయమని మున్సిపల్ మాజీ చైర్మన్, కృష్ణాజిల్లా ఖోఖో అసోసియేషన్ అధ్యక్షుడు యలవర్తి శ్రీనివాసరావు అన్నారు. మంగళవారం స్థానిక ఎస్‌పిఎస్ మున్సిపల్ పాఠశాలలో ఖోఖో

క్రీడాకారులను అభినందించే కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా యలవర్తి శ్రీనివాసరావు, ఇంటర్నేషనల్ ఖోఖో రిఫరీ మడకా ప్రసాద్ మాట్లాడుతూ ఈ నెల 23, 24 తేదీల్లో చెన్నై అడయార్ యూనివర్సిటీలో జరిగిన 6వ జాతీయస్థాయి ఖోఖో పోటీలలో ఆంధ్రప్రదేశ్ జట్టు ద్వితీయ స్థానంలో నిలిచిందన్నారు. ఏపీ జట్టు తరపున ఎస్‌పిఎస్ విద్యార్థులు పాల్గొని జాతీయస్థాయి పోటీల్లో రజత పతకాలను సాధించడం గుడివాడకే గర్వకారణమన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల హెచ్ఎం రాణి, క్రీడాకారులు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టడీమెటీరియల్ పంపిణీ

ప్రజాశక్తి-గుడివాడ: చిన్నారులకు నోటు పుస్తకాలు, పెన్నులు, స్టడీ మెటీరియల్ అందజేయండం అభినందనీయమని టిడిపి నాయకుడు నీరుడు సురేష్ అన్నారు. మంగళవారం స్థానిక 26వ వార్డు కార్మికనగర్‌లోని ఎలిమెంటరీ పాఠశాలలో మాజీ విఆర్ఓ జాలాది ప్రభాకరరావు, ఆయన కుమార్తె దివ్యల వితరణతో మున్సిపల్ ఎలిమెంటరీ పాఠశాలలోని విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, మెటీరియల్‌ను వార్డు టిడిపి అధ్యక్షుడు నీరుడు సురేష్ చేతులు మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా సురేష్ మాట్లాడుతూ జాలాది ప్రభాకరరావు ప్రతి ఏడాది విద్యార్థులకు నోటు పుస్తకాలు, పెన్నులు, స్టడీ మెటీరియల్ వితరణగా అందించడం గొప్ప విషయమన్నారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎం వి.నిర్మలరాణి, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చర్చి వ్యవస్థాపకులు సత్యనారాయణ కన్నుమూత

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): మచిలీపట్నంలోని బెరాకా ప్రార్థన మందిర వ్యవస్థాపకులు బట్లంకి సత్యనారాయణ (76) హైదరాబాద్ ప్రైవేట్ ఆస్పత్రిలో చికిత్స పొందుతూ సోమవారం కన్నుమూశారు. జీవిత బీమా చిరు ఉద్యోగిగా జీవితం సాగిస్తూ బెరాకా మందిరం నిర్మించి భార్య భారతి విజయలక్ష్మితో కలిసి ఎందరికో సహాయం అందించారు. సత్యనారాయణకు కుమార్తె, కుమారుడు ఉన్నారు. సత్యనారాయణ మృతేదేహాన్ని స్థానిక

జిల్లా కోర్టు సెంటర్‌లో ఉన్న బెరాకా ప్రార్థనా మందిరం బుధవారం ప్రజాసందర్శనార్థం ఉంచుతారని, గురువారం మధ్యాహ్నం అంతిమయాత్ర నిర్వహిస్తారని బెరాకా మినిస్ట్రీస్ అధినేత డాక్టర్ బి.ఎస్ కిరణ పాల్ తెలిపారు.

విద్యార్థినులకు నగదు బహుమతి

ప్రజాశక్తి-ఉయ్యూరు: ఎజి అండ్ ఎస్‌జిఎస్ కళాశాల డిగ్రీ, ఇంటర్మీడియట్ విద్యార్థినులు ఐదు మందికి ఇన్నర్వోల్ క్లబ్ ఆధ్వర్యంలో రూ.15వేల నగదు ప్రోత్సాహక బహుమతి అందజేశారు. రామకృష్ణ రిక్రియేషన్ క్లబ్ ఆడిటోరియంలో మంగళవారం ఏర్పాటుచేసిన

కార్యక్రమంలో క్లబ్ అధ్యక్ష కార్యదర్శులు సుధారాణి, అన్నేరాణి, ఇతర సభ్యులు విద్యార్థినులు నగదు అందజేశారు.

రేషన్ పంపిణీపై ఆర్‌డిఒ ఆరా

ప్రజాశక్తి-ఉయ్యూరు: గ్రామాల్లో రేషన్ పంపిణీ తీరుపై ఉయ్యూరు ఆర్డీవో డి.రాజు ప్రజల అభిప్రాయాలు తీసుకున్నారు. మండ పరిధి కాటూరు, గండిగుంటలో మంగవారం పర్యటించి అం గన్వాడీ కేంద్రాల్లో సరుకులు పరిశీలించారు. ప్రజలనుంచి రేషన్ పంపిణీ పై వివరా లు, సమస్యలు అడిగి తెలుసుకున్నారు.

వ్యాధులు ప్రబలకుండా చూడాలి

ప్రజాశక్తి-పమిడిముక్కల: పరిసరాలను పరిశుభ్రంగా ఉంచడం అందరి బాధ్యతని, గ్రామాల్లో వ్యాధులు ప్రబలకుండా, తాగునీరు సమస్య లేకుండా చూడాలని పిఓపిఆర్డి కె.వెంకటేశ్వర అన్నారు. మండల అభివృద్ధి కార్యాలయంలో కార్యదర్శుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ సచివాలయ సిబ్బంది ఎప్పటికప్పుడు ఫ్రైడే డ్రైడే కార్యక్రమాలు చేయాలన్నారు. పెన్షన్లు సక్రమంగా పంపిణీ చేయాలన్నారు.

క్వారీలో రోడ్డు నిర్మాణ పనులు పరిశీలన

ప్రజాశక్తి - వన్‌టౌన్ : పశ్చిమ నియోజకవర్గం లోని 50వ డివిజన్ గొల్లపాలెం గట్టు క్వారీ పరిధిలో పాడైపోయిన రోడ్ల పునర్నిర్మాణం నాలుగు లక్షల వ్యయంతో చేపట్టారు. ఈ పనులను మంగళవారం కార్పొరేటర్ బి.సత్యబాబు పరిశీలిం చారు. అనంతరం సత్యబాబు మాట్లాడుతూ డివిజన్ అభివృద్ధి పనులు ఎన్నికల కోడ్ వల్ల, ఇసుక కొరత వలన బిల్లులు కాంట్రాక్టులకు చెల్లింపు సక్రమంగా చేయనందువల్ల ఆలస్యంగా అవుతున్నాయని కావున మంజూరైన వివిధ పనులను సకాలంలో ప్రారంభించి త్వరగా పూర్తి చేయాలని మున్సిపల్ కమిషనర్ కి విజ్ఞప్తి చేశారు. క్వారీ కొండ ప్రాంతం ప్రమాదకరంగా ఉన్నందున ఐరన్ మెస్ రివిట్లతో రక్షణ చర్యలు చేపట్టాలని ప్రమాదకరంగా ఉన్న బండరాళ్లు తొలగించాలని ఈ సందర్భంగా కోరారు. ఈ పర్యటనలో ఆవాజ్ నగర నాయకులు ఎస్‌డి భాష, స్థానిక నాయకులు దుర్గారావు తదితరులు పాల్గొన్నారు.

దుర్గమ్మకు సారె

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మకు ఆషాడ సారెను శానిటేషన్ విభాగం సిబ్బంది మంగళవారం సమర్పించారు. ఆషాడ మాసం సందర్భంగా దేవస్థానంలో ఆలయ పారిశుధ్య (శానిటేషన్) విభాగం వారు ప్రతి సంవత్సరం వలె శ్రీ అమ్మవారికి పవిత్ర సారె సమర్పించే కార్యక్రమంలో భాగంగా ఆలయ శానిటేషన్ విభాగం వారి ఆహ్వానం మేరకు డిప్యూటీ కలెక్టర్, ఆలయ కార్యనిర్వాహణాధికారి కె.ఎస్.రామారావు దంపతులు విచ్చేశారు. శానిటేషన్ అధికారులు వీరికి స్వాగతం పలికి దుశ్శాలువతో సత్కరించారు. అనంతరం జమ్మిదొడ్డి లోని దేవతా మూర్తుల వద్ద ఆలయ వైదిక సిబ్బందిచే పూజలు నిర్వహించి కార్యనిర్వాహణాధికారి దంపతులు వారు, ఉప కార్యనిర్వాహనాధికారి వారు, ఎఇఒ పి.చంద్రశేఖర్ సారె కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం వీరు కుటుంబ సభ్యులతో కలిసి ఊరేగింపుగా కనకదుర్గా నగర్ మీదుగా ఆలయానికి చేరుకోగా ఆలయ అధికారులు ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి అమ్మవారి దర్శనం కల్పించారు. అనంతరం మహామండపం ఆరో అంతస్తులో దేవస్థానం వారు ఏర్పాటు చేసిన అమ్మవారి ఉత్సవ విగ్రహం వద్ద ఆలయ అర్చకులు పూజలు నిర్వహించి, అందరికీ ఆశీర్వాదం అందజేశారు. ఈ కార్యక్రమంలో ఆలయ ఉపకార్యనిర్వాహణాధికారి లీలాకుమార్, కార్యనిర్వాహక ఇంజినీర్ లింగం రమాదేవి, వైదిక సిబ్బంది, ఇతర సిబ్బంది పాల్గొన్నారు.

పారిశుధ్యంపై పెరుగుతున్న ఫిర్యాదులు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: పట్టణంలో ఎక్కడ చూసినా పారిశుధ్యంపై ఫిర్యాదులు ఎక్కువ వస్తున్నాయని జగ్గయ్యపేట అభివృద్ధి కోసం ఇంత డబ్బు ఖర్చు చేస్తున్నా పరిశుభ్రత లేకపోతే జగ్గయ్యపేట అనారోగ్యానికి గురవుతుందని మున్సిపల్ చైర్మన్ రంగాపురం రాఘవేంద్ర అన్నారు. మంగళవారం పట్టణంలో మున్సిపల్ కార్యాలయంలో అధికారులతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ రాఘవేంద్ర మాట్లాడుతూ ముందు ముందు శానిటరీ విభాగంలో ఎటువంటి ఫిర్యాదులు వచ్చినా చర్యలు కఠినంగా ఉంటాయని ఎవరి బాధ్యత వారు సక్రమంగా నిర్వర్తించాలని తెలిపారు. వారికి ఏవైనా సమస్యలుంటే తమకు స్వయంగా తెలియజేయాలని, వారికి కేటాయించిన సిబ్బందితో పని చేయించాల్సిన భాధ్యత వారిదే అని అన్నారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమిషనర్ నాగ మల్లేశ్వరరావు, శానిటరీ ఇన్స్పెక్టర్ దుర్గాప్రసాద్, తదితరులు పాల్గొన్నారు.

వృథాగా తాగునీరు

ప్రజాశక్తి - వత్సవాయి : చిల్లకల్లు వైరా రహదారిపై లింగాల కాజ్వే పైన పంచాయతీ వారు వేసిన పైపులైను లీకై వృథాగా పోతుంది. వాహనదారులు పలు ఇబ్బందులకు గురవుతున్నారు. వాహనదారులు బ్రిడ్జి పై ప్రయాణించాలంటే ప్రాణాల అరిచేతిలో పెట్టుకొని ప్రయాణిస్తున్నారు. వత్సవాయి పైలెట్ ప్రాజెక్టు నుండి వత్సవాయి, శ్రీను నాయక్ తండ, డబ్బాకుపల్లి, గంగవల్లి, పోచవారం తదితర గ్రామాలకు మంచినీరు సరఫరా అవుతుంది. ఈ కాజీపేట అప్పుడప్పుడు అక్కడక్కడ పైప్‌లైన్‌లో లీకై రోడ్డుమీద వృథాగా పోవడంతో లింగాల కాజ్వే పూర్తిగా ధ్వంసం అవుతుంది. నిత్యం నీళ్లు పోవడం వల్ల రోడ్డు డ్యామేజీ అయ్యి సిమెంటు దిమ్మెలు పగిలిపోయి చిన్న చిన్న రాళ్లు లేచి పోయి అక్కడ గుంటలు పడిపోతున్నాయి. ప్రయాణికులు తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారు. ఆ వథాగా పోయే నీరు చిన్నపాటి గ్రామానికి మంచినీరు అందించవచ్చని మండల ప్రజలు చర్చించుకుంటున్నారు.

వృథాగా పోతున్న తాగునీరు

వాగ్దేవి మహిళా కళాశాలలో న్యాయ విజ్ఞాన సదస్సు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని వాగ్దేవి మహిళా కళాశాలలో జగ్గయ్యపేట మెజిస్ట్రేట్‌లు శోభారాణి, శ్రావణి మేడం న్యాయ విద్యా విజ్ఞాన సదస్సుకు ముఖ్య అతిథులుగా హాజరయ్యారు. ఈ సందర్భంగా శోభారాణి మాట్లాడుతూ విద్యార్థులను డ్రగ్స్ నుండి ఏ విధంగా జాగ్రత్తగా ఉండాలి సమాజంలో వివిధ రకాల వ్యక్తులు మహిళలను ఏదోరకంగా ఆకర్షించు మాటలతో లోపర్చుకుంటారో వివరించారు. ర్యాగింగ్ నివారణకు తీసుకోవాల్సిన చర్యలు ర్యాగింగ్ చేస్తే ఏ రకమైన సెక్షన్ల కింద చట్టపరంగా కేసులు నమోదు చేస్తారో విద్యార్థులకు వివరించారు. అదేవిధంగా డ్రగ్స్ వాడటం వల్ల చాలా సెక్షన్ల కింద నాన్ బెయిలబుల్ కేసులు నమోదు చేస్తారని వివరించారు. మెజిస్ట్రేట్ శ్రావణి మాట్లాడుతూ విద్యార్థులు సోదరభావంతో ర్యాగింగ్ లేకుండా కలిసిమెలిసి విద్యాభ్యాసం కొనసాగిస్తూ డ్రగ్స్ పట్ల అప్రమత్తంగా ఉండాలని ఈ డ్రగ్స్ గంజాయి రూపంలో చిన్న టాబ్లెట్స్, స్టిక్కర్స్ రూపంలో కూడా మార్కెట్లోకి విడుదల చేస్తుంది విద్యార్థినిలను లోపర్చుకోవటం జరుగుతుందని వీటి పైన చట్టపరంగా క్రిమినల్ కేసులు నమోదు చేసి నాన్బెయిలబుల్ సెక్షన్ల కింద జైలు శిక్ష విధిస్తారని వివరించారు. ఈ కార్యక్రమంలో సీనియర్ న్యాయవాదులు అన్నెపాక సుందర్ రావు, ఎజిపి టీ ఎల్ నరసింహారావు, ప్రిన్సిపాల్ సురేష్, మహిళా కళాశాల బీఎస్సీ నర్సింగ్ ఫుడ్ టెక్నాలజీ, మైక్రో బయాలజీ కంప్యూటర్స్ బీకాం విద్యార్థినులు పాల్గొన్నారు.

ప్రభుత్వ ఉన్నత పాఠశాల సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : మండలంలోని అనుమంచిపల్లి ప్రభుత్వ ఉన్నత పాఠశాలను మంగళవారం గరికపాడు కె.ఎల్.రావు కృషి విజ్ఞాన కేంద్రం ప్రోగ్రాం కోఆర్డినేటర్ డాక్టర్ కృష్ణంరాజు అధ్యక్షతన డాక్టర్ ప్రభావతి గృహ విజ్ఞాన శాస్త్రవేత్త ప్రథమ శ్రేణి పరిశీలన కార్యక్రమం నిర్వహించారు. న్యూట్రిషన్ గార్డెన్ ఏర్పాటు నిమిత్తం వివిధ రకాల కూరగాయ విత్తనాలు ఆకుకూర మొదలు చేసి విద్యార్థులతో నాటించారు. పాఠశాల ప్రధానోపాధ్యాయులు గురు, సిబ్బంది పాల్గొన్నారు.

మిలిటరీ గ్రేడ్ డ్యూరబిలిటీతో ఒప్పో

ప్రజాశక్తి - విజయవాడ అర్బన్ : స్మార్ట్ ఫోన్ల లో అగ్రగామి. ఒప్పో తన ఉత్పత్తుల శ్రేణిలో అత్యంత కఠినమైన 5జీ స్మార్ట్‌ఫోన్ కె12ఎక్స్ 5జీని కేవలం రూ.12,999లకు పరిచయం చేస్తోందని సంస్థ ప్రతినిధి కె.ఈశ్వర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ పరికరం బ్రీజ్ బ్లూ, మిడ్‌నైట్ వైలెట్ అనే రెండు ఆకర్షణీయమైన రంగుల్లో లభ్యమవుతుందని అన్నారు.ఒప్పో ఇ-స్టోర్, ఫ్లిప్కార్ట్ లో వచ్చే ఆగస్టు 2వ తేదీ నుంచి అందుబాటులో ఉంటుందన్నారు. ఇది 'ఎంఐఎల్-ఎస్‌టిడి-810హెచ్' మిలిటరీ గ్రేడ్ సర్టిఫికేషన్, దుమ్ము, నీటి నిరోధకత కోసం ఐపీ54 రేటింగ్‌ను, సెగ్మెంట్ ఫస్ట్ స్ప్లాష్ టచ్ టెక్నాలజీతో సెగ్మెంట్ లీడింగ్ మన్నికను కలిగి ఉంటుందని తెలిపారు. తడి వేళ్లతోనూ టచ్‌స్క్రీన్‌ను ఆపరేట్ చేయవచ్చు అని తెలిపారు.

శామ్‌సంగ్ గెలాక్సీ ఆఫర్లు

శాంసంగ్ ఆరో తరం ఫోల్డబుల్ స్మార్ట్‌ఫోన్‌లు, ఎకో సిస్టం ఉత్పత్తులు, గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6, గెలాక్సీ వాచ్ అల్ట్రా, వాచ్ 7, బడ్స్ 3.. ఇప్పుడు వినియోగదారులకు సమీపంలోని రిటైల్ అవుట్‌లెట్‌లలో ప్రత్యేకమైన ఆఫర్లు అందిస్తున్నట్లు శాంసంగ్ ఏరియా ఇన్‌ఛార్జి శుభకర్ ఒక ప్రకటనలో తెలిపారు. వినియోగదారులు శాంసన్ డాట్ కామ్, అమెజాన్ డాట్ ఇన్, ఫ్లిప్‌కార్ట్‌లో కూడా ఈ ఉపకరణాలను కొనుగోలు చేయవచ్చన్నారు. గెలాక్సీ జెడ్ ఫోల్డ్ 6, గెలాక్సీ జెడ్ ఫ్లిప్ 6 లను కొనుగోలు చేసే కస్టమర్‌లు గెలాక్సీ జెడ్ అస్యూరెన్స్‌ని పొందుతారని తెలిపారు. ఎప్పటికప్పుడు కొత్త ఉత్పత్తులను అందిస్తున్న శామ్‌సంగ్ అద్భుతమైన ఆఫర్లు కూడా అందిస్తుందన్నారు.

గొల్లమందలలో వైద్య శిబిరం

ప్రజాశక్తి - ఎ.కొండూరు : ఎ.కొండూరు మండలం గొల్లమందల గ్రామంలో జిల్లా వైద్యాధికారి డాక్టర్ ఎం.సుహాసిని ఆదేశాల మేరకు వైద్య శిబిరం ఏర్పాటు చేసినట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ వి.స్వాతి తెలిపారు. సీజనల్ వ్యాధులు ప్రబలుతున్న నేపథ్యంలో వైద్య శిబిరం ఏర్పాటు చేసి 28 మంది రోగులకు వైద్య పరీక్షలు నిర్వహించినట్లు తెలిపారు. గ్రామ ప్రజలు ఈ శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని, వ్యక్తిగత పరిశుభ్రతతో పాటు పరిసరాలను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా చూసుకోవాలని, దోమలు కుట్టకుండా శరీరం అంతా కప్పి ఉండేలా దుస్తులు ధరించుకోవాలని, దోమ తెరలు వాడటం ద్వారా దోమ కాటు నుంచి తప్పించుకోవాలని, వేడి వేడి ఆహార పదార్థాలు మాత్రమే భుజించాలని సూచించారు. గ్రామంలో దోమల నిర్మూలనకు మలాథియాన్ ఫాగింగ్ చేయిస్తున్నట్లు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం సూపర్ వైజర్ ఎం.బాల మురళీ కృష్ణ తెలిపారు. ఈ శిబిరంలో ఎఎన్ఎం మునికుమారి, ఎం.ఎల్.హెచ్‌పి.మౌనిక, ఆషా కార్యకర్తలు పాల్గొన్నారు.

విద్యార్థులకు స్టేషనరీ పంపిణీ

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఫెర్రీలోని భవిత శిక్షణా కేంద్రంలో సీయోను మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో రూ. 3 వేలు ఆర్థిక సాయం మరియు మానసిక వైకల్యం, వికలాంగులైన విద్యార్థులకు స్టేషనరీ పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా అమెరికా దేశం నుండి వచ్చిన సిస్టర్ అలెక్స్ పాల్గొన్నారు. ముఖ్య అతిథులుగా పాస్టర్ మోగులూరి సుశేశ్వరరావు, బ్యూల, ఎమ్ రాజేష్, ఎ.బాబు, బి.పాపారావు, పి.సువర్ణరాజు, పి.రాజారావు, పి.కిరణ్ కుమార్, పి.ఉషా కిరణ్, స్కూల్ టీచర్స్ ఉషారాణి, చంద్రవతి పాల్గొని పిల్లలతో కొన్ని విషయాలు పంచుకున్నారు. తదుపరి డైరెక్టర్ మోగులూరి సురేష్ బాబు మాట్లాడుతూ విద్యార్థులు మంచి క్రమ శిక్షణతో శ్రద్ధలతో విద్యను అభ్యసించాలని, ఉన్నత స్థాయికి ఎదిగి ఉన్నత శిఖరాలను అదిరోహించాలని ఆకాక్షించారు.

ముత్తారెడ్డికి ఫోన్‌లో జగన్ పరామర్శ

ప్రజాశక్తి - వీరులపాడు : శస్త్ర చికిత్స చేయించుకొని విశ్రాంతి పొందుతున్న పెద్దాపురం గ్రామానికి చెందిన మాజీ జడ్పిటిసి సభ్యులు, వైసిపి మండల మాజీ కన్వీనర్ కోటేరు ముత్తారెడ్డిని, మాజీ ముఖ్యమంత్రి శ్రీ వైయస్ జగన్మోహన్ రెడ్డి ఫోన్లో పరామర్శించారు. ముత్తారెడ్డి ఇటీవల హైదరాబాద్ నగరంలో శస్త్రచికిత్స చేయించుకుని పెద్దాపురం గ్రామంలోని తన నివాసంలో విశ్రాంతి తీసుకుంటున్నారు. ఎంఎల్‌సి డాక్టర్ మొండితోక అరుణ్ కుమార్ మంగళవారం సాయంత్రం తాడేపల్లి వైసిపిపార్టీ కార్యాలయంలో జగన్‌ను కలిసిన సందర్భంలో గుర్తు చేయగా ఈ మేరకు జగన్ ముత్తారెడ్డితో ఫోన్‌లో యోగక్షేమాలడిగి తెలుసుకున్నారు.

వేదాద్రి ఆలయం హుండీ లెక్కింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : వేదాద్రి గ్రామంలో గల శ్రీ యోగానంద లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవస్థానంలో సోమవారం హుండీ లెక్కించారు. దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త డాక్టర్ విఎల్ ఇందిరా దత్తు ఆధ్వర్యంలో నందిగామ మండలం అంబర్ పేట శ్రీ సత్యమ్మ అమ్మవారి దేవస్థానం ఇఒ పి.సీతారామయ్య, దేవస్థాన ఇఒ శిరపరపు హేమలత దేవి సమక్షంలో హుండీలు తెరిచి లెక్కించారు. 4 నెలల 9 రోజులకు గానూ దేవాలయంలో హుండీలు - 9 ద్వారా రూ.21,66,812 లు, అన్నదాన సత్రం హుండీ -1 ద్వారా రూ.22,445, మొత్తం రూ.21,89,257లు.

ఇతర దేశాల కరెన్సీ వివరములు : యు.యస్.ఏ 1 డాలర్ : 15 నోట్స్, యు.యస్.ఏ 10 డాలర్ 1 నోట్, నేపాల్ 10 రూపీ : 1 నోట్, కెనడా 20 డాలర్- 1 నోట్, యు.కె. 20 పౌండ్ 1 నోట్, మలేషియా 1 రింగ్గిట్ 5 నోట్లు వచ్చాయి. ఈ హుండీ లెక్కింపు కార్యక్రమానికి దేవస్థాన వంశపారంపర్య ధర్మకర్త తరుపున కెసిపి సంస్థ ప్రతినిధి పి.రామ్ ప్రసాద్, శ్రీ దుర్గా శివసాయి సేవా సంఘం, పరిటాల శ్రీ భ్రమరాంభిక సేవా సమితి సభ్యులు పాల్గొన్నారు.

నేత్ర వైద్య శిబిరం

ప్రజాశక్తి - వత్సవాయి : కొమరగిరి ట్రస్ట్, చిన్నఅవుటుపల్లి పిన్నమనేని సిద్దార్థ్ కంటి ఆసుపత్రి ఆధ్వర్యంలో వత్సవాయి మండలం కాకరవాయి గ్రామంలోని మండల పరిషత్ పాఠశాలలో మంగళవారం నిర్వహించారు. కంటి వైద్య శిబిరంలో 118 మందికి పైగా కంటి వైద్య పరీక్షలు చేయించుకున్నారు. వారిలో 18 మందికి కంటి ఆపరేషన్ నిమిత్తం రిఫర్ చేశారు. వారిని పిన్నమనేని సిద్ధార్థ వైద్య సిబ్బంది ఆధ్వర్యంలో ప్రత్యేక బస్‌లో పంపించారు. ఈ కార్యక్రమంలో కాకరవాయి గ్రామ సర్పంచ్ గుర్రం సత్యవతి రామారావు, గ్రామ రామాలయం కమిటీ కన్వీనర్ స్వామి, కొమరగిరి ట్రస్ట్ చైర్మన్ కొమరగిరి భరద్వాజ్, ట్రస్ట్ ప్రతినిధి గంగవరపు శ్రీనివాస్, పిఆర్ఒ రాఘవ, డాక్టర్స్ జాహ్నవి, విభా, ప్రిస్కిల్లా, సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

విఎంసి కమిషనర్‌ను కలిసిన నాగుల్ మీరా

ప్రజాశక్తి - వన్‌టౌన్ : నూతనంగా బాధ్యతలు చేపట్టిన ఎన్టీఆర్ జిల్లా మున్సిపల్ కమిషనర్ ధ్యానచంద్రను పోలీస్ హౌసింగ్ కార్పొరేషన్ మాజీ చైర్మన్ నాగుల్ మీరా, పశ్చిమ ఎంఎల్ఏ కార్యాలయ కార్యదర్శి ప్రత్తిపాటి శ్రీధర్, వారి కార్యాలయంలో మంగళవారం మర్యాద పూర్వకంగా కలిసి, శుభాకాంక్షలు తెలిపి పుష్పగుచ్ఛం అందజేశారు.

నిర్మాత ఉప్పలపాటికి నివాళి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సినీ నిర్మాత, ఉప్పలపాటి సూర్యనారాయణ బాబు మృతి తీరని లోటని విజయవాడ టిడిపి నాయకులు,ఉత్తరాంధ్ర ఇన్‌ఛార్జ్, మాజీ ఎంఎల్‌సి బుద్దా వెంకన్న తెలిపారు. సూపర్ స్టార్ కృష్ణ బావమరిది, సినీ నిర్మాత సూర్యనారాయణ బాబు మృతదేహాన్ని మంగళవారం హైదరాబాద్ మూవీ టవర్స్‌లో ఉంచగా బుద్దా వెంకన్న సందర్శించి నివాళు లర్పించారు. కుటుంబ సభ్యులకు సానుభూతి తెలిపారు. ఆయనతో ఉన్న పరిచయాలను గుర్తు చేసుకున్నారు.

రోడ్డుకు మోక్షమెప్పుడో..?

గోతులు పడిన రోడ్డు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం కొండపావులూరు నుంచి బిబిగూడెం గ్రామాల్లోని పొలాలకు వెళ్లే ప్రధాన రహదారి పూర్తిగా ధ్వంసం అయ్యింది. ఈ రోడ్డుకు మోక్షం ఎప్పుడు కలుగుతుందని రైతులు ప్రశ్నిస్తున్నారు. ప్రయాణికులు, రైతులు కాలు మోపలేని పరిస్థితి తలెత్తింది. ద్విచక్ర వాహనచోదకులు ఆదమరిస్తే ఆసుపత్రికి వెళ్లాల్సి వస్తోంది. రాత్రిళ్లు ఈ రోడ్డుపై ప్ర యాణం నరకాన్ని చూపిస్తోంది. దాదాపు దశాబ్దన్నర క్రితం జిల్లా పరిషత్ ఆధ్వర్యంలో ఈరహదారిని అభివద్ధి పరిచారు. ఐదేళ్లకు రోడ్డు పాక్షికంగా దెబ్బతింది. గత ఐదేళ్ల పారెడు మట్టి కూడా వేయలేదు. వానలకు మొత్తం లేచిపోయి గోతులు మిగిలాయి. ట్రాక్టర్ల తాకిడికి అవి రాళ్లతేలి పెద్దవిగా మారాయి. దీంతో ఈ రహ దారిపై ప్రయాణం ప్రమాదకరంగా మారింది.

రైతుల బాధలు వర్ణనాతీతం

కొండపావులూరు, పురుషోత్తపట్నం నుంచి బిబిగూడెం వరకు పది కిలోమీటర్ల దూరం ఉంది. రహదారికి ఇరువైపులా పంట పొలాలున్నాయి. దాదాపు రెండు వేల ఎకరాలలో వరి సాగు అవు తుంది. నిత్యం రైతులు పొలాలకు వెళ్తారు. రోడ్డంతా గోతులు పడటంతో నడవటానికి అగచాట్లు పడుతున్నారు. ద్విచక్ర వాహనంపై వెళితే ఎక్కడ పడిపోతామో అన్న భయం వారిలో నెలకొంది. దీంతో చాలా మంది కష్టమైనా నడచి వెళ్తున్నారు. ఈ రహదారికి మోక్షం లేదని మదన పడు తు న్నారు. వ్యవసాయ ఉత్పత్తులు తీసుకెళ్లడానికి లారీలు రావటం లేదు, అందుకు కారణం రోడ్డం తా ధ్వంశం కావటమే. గత పదేళ్లలో ఈరహదారిని బాగు చేయించాలని కోరుతూ స్థానికులు అ ధికారులకు ఎన్నిసార్లు నివేదించారు. అయినా రహదారికి ఒక్క రూపాయి కూడా నిధులు మం జూరు కాలేదు. పురుషోత్తపట్నం, కొండపావులూరు, బిబిగూడెం రైతుల గోష ఎవరికీ వినపడటం లేదు. ఇప్పటికైనా స్పందించి నిధులు మంజూరు చేయించాలని అంటున్నారు.

మాలమహానాడు అధ్యక్షునిగా నందీశ్వరరావు

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు

గుడివాడ నియోజకవర్గం మాలమహానాడు అధ్యక్షునిగా గుడ్లవల్లేరు అంబేద్కర్ నగర్‌కు చెందిన చేబత్తిన నందీశ్వరరావు నియమితులయ్యారు. సోమవారం రాత్రి

గుడ్లవల్లేరులో నిర్వహించిన సమావేశంలో గుడివాడ నియోజకవర్గ అధ్యక్షునిగా జాతీయ అధ్యక్షులు గోళ్ల అరుణ్‌కుమార్, రాష్ట్ర అధ్యక్షులు జాన్‌పాల్ ఆదేశాల మేరకు నియామక పత్రాన్ని రాష్ట్ర ఉపాధ్యక్షుడు గోగులమూడి రాజు అందచేశారు. ఈ సందర్భంగా నందీశ్వరరావు మాట్లాడుతూ తనపై పెట్టుకున్న నమ్మకాన్ని వమ్ము చెయ్యకుండా కమిటీకి కట్టుబడి పని చేస్తానన్నారు. ఈ సందర్భంగా రాజును సంఘ ప్రతినిధులు సత్కరించారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శి వర్రె చిట్టిబాబు, మాల మహానాడు సీనియర్ నాయకులు దారం నిరంజన్‌రావు, మేకల అనిల్, రేమల్లి ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

నిరుద్యోగ యువత నుంచి దరఖాస్తులు ఆహ్వానం

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో పదో తరగతి, ఇంటర్మీడియట్ ఉత్తీర్ణులై ఇంగ్లీష్ భాష చదవడం, రాయగల నైపుణ్యం ఉన్న గిరిజనుల కోసం ఎం5ఎస్‌కె సేఫ్టీ వింగ్స్ ప్రైవేట్ లిమిటెడ్ సికింద్రాబాద్ సౌజన్యంతో నిర్వహించిన జాబ్‌మేళాలో ఎంపికైన వారి నుండి దరఖాస్తులు కోరుతున్నట్లు జిల్లా కలెక్టర్ బాలాజీ తెలిపారు. పికింగ్, ప్యాకింగ్, స్కానింగ్, లోడింగ్, అన్ లోడింగ్ వంటి ఉద్యోగాల్లో వారానికి ఐదు రోజులు షిఫ్టుల వారీగా నెలకు రూ.17 వేలు వేతనం ఇవ్వనున్నట్లు పేర్కొన్నారు. ఆసక్తి గల వారు వచ్చే నెల 3వ తేదీ వరకు సాయంత్రం ఐదు గంటల్లోగా కలెక్టరేట్ కాంపౌండ్‌లోని జిల్లా గిరిజన సంక్షేమ, సాధికారత అధికారి కార్యాలయంలో దరఖాస్తుతో పాటు బయోడేటా, సర్టిఫికెట్లు, కుల ధ్రువీకరణ పత్రం, ఆధార్ కార్డు, రేషన్ కార్డు, ఫొటో అందజేయాలని పేర్కొన్నారు. ఇతర వివరాలకు 9502082159, 7794927921, 7993587130 నెంబర్లకు సంప్రదించాలని కోరారు.

జగన్‌కు స్వాగతం

ప్రజాశక్తి-గన్నవరం: బెంగుళూరు నుండి గన్నవరం విమానాశ్రయానికి మంగళవారం సతీసమేతంగా మాజీ సీఎం, వైసీపీ అధ్యక్షుడు వైఎస్ జగన్ చేరుకున్నారు. వైసీపీ నాయకులు, కార్యకర్తలు ఆయనకు ఘన స్వాగతం పలికారు. అనంతరం రోడ్డు మార్గాన గన్నవరం విమానాశ్రయం నుండి తాడేపల్లి నివాసానికి బయలుదేరి వెళ్లారు. ఎయిర్‌పోర్టుకు జగన్ రావడంతో ఒక్కసారిగా తోపులాట జరిగింది. తోపులాటలో కార్యకర్తకు పోలీసులకు మధ్య వాగ్వాదం నెలకొంది.

క్రీడా రంగానికి ప్రోత్సాహం : కలెక్టర్

యోగాసనాలు వేస్తున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్(కృష్ణా): కృష్ణాజిల్లాలో క్రీడా రంగానికి అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తామని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ పేర్కొన్నారు. వరుసగా 8 వ రోజు మంగళవారం ఉదయం నగరంలోని జిల్లా పరిషత్ కన్వెన్షన్ హాల్లో జరిగిన ప్రత్యేక ఉచిత యోగా శిక్షణా తరగతులలో జిల్లా కలెక్టర్ పాల్గొని యోగాసనాలు వేశారు. అనంతరం ప్యారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్స్ క్రీడలు పురస్కరించుకొని జిల్లా క్రీడా ప్రాధికార సంస్థ ఏర్పాటు చేసిన ఒలంపిక్స్ ఫొటోబోర్డుతో సెల్ఫీ తీసుకున్నారు. ప్యారిస్‌లో జరుగుతున్న ఒలంపిక్ క్రీడల్లో మన భారతదేశానికి చెందిన క్రీడాకారులు బాగా రాణించి పతకాలు సాధించి దేశ ప్రతిష్ఠను ఇనుమడింపజేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ ఆకాంక్షించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ భారతదేశానికి చెందిన మను బాకర్ 10 మీటర్ల ఎయిర్ పిస్టల్ ఈవెంట్లో కాంస్య పతకం సాధించడం గర్వించదగ్గ విషయం అన్నారు. జిల్లాలో క్రీడాకారులకు అన్ని విధాల ప్రోత్సాహం అందిస్తామన్నారు. నాగాయలంకలో కేనోయింగ్, కియా కింగ్ జల క్రీడలను ప్రోత్సహించేందుకు అసంపూర్తిగా ఉన్న క్రీడా శిక్షణా అకాడమీ భవనాన్ని పూర్తి చేసేలా అన్ని చర్యలు తీసుకుంటున్నామన్నారు. ఈ కార్యక్రమంలో డిఆర్‌ఓ కె చంద్రశేఖర రావు, జిల్లా క్రీడల చీఫ్ కోచ్ ఝాన్సీ లక్ష్మి, జిల్లా పశుసంవర్ధక అధికారి శ్రీనివాసరావు, జిల్లా సహకార అధికారి చంద్రశేఖర్, సమాచార పౌర సంబంధాల శాఖ డిడి యమ్ వెంకటేశ్వర ప్రసాద్, వ్యవసాయ శాఖ ఏడి పార్థసారథి, యోగా గురువులు ముదిగొండ శాస్త్రి మద్దాల చింతయ్య, శీలం రమేష్ పాల్గొన్నారు.

పెండింగ్ పనులు పూర్తి చేయండి

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): జిల్లాలో ఎంపి లాడ్స్, సిఎస్ఆర్, ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన వివిధ అభివద్ధి పనులను త్వరితగతిన పూర్తి చేయాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు.మంగళవారం ఆయన కలెక్టరేట్లోని కాన్ఫరెన్స్ హాల్లో జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మతో కలిసి వివిధ శాఖల అధికారులు, ఇంజనీరింగ్ అధికారులతో పెండింగ్ లో ఉన్న అభివద్ధి పనులపై సమీక్షించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ఎంపీ లాడ్స్, సిఎస్ఆర్, ఉపాధి హామీ పథకం నిధులతో చేపట్టిన సిసి రోడ్లు, కమ్యూనిటీ హాల్స్, డ్రైనేజీ, వంతెనల నిర్మాణం తదితర అభివద్ధి పనులు మొదలుపెట్టని స్థితిలో ఉంటే టెండర్లు పిలిచి వెంటనే ప్రారంభించాలని, ఇప్పటికే మొదలుపెట్టిన పనులను సత్వరమే పూర్తి చేయాలని సూచించారు.ఆయా పనులను పూర్తి చేసేందుకు నిధులు అందుబాటులో ఉన్నాయని, నిర్లక్ష్యం చేయకుండా సకాలంలో పూర్తి చేయాలన్నారు.పనులు చేపట్టడం ఎంత బాధ్యతో అంతే బాధ్యతగా బిల్లులు రూపొందించి సకాలంలో చెల్లింపునకు చర్యలు తీసుకోవాలన్నారు.ఈ సమావేశంలో పంచాయతీరాజ్ ఎస్ఈ విజయ కుమారి, మచిలీపట్నం, గుడివాడ మున్సిపల్ కమిషనర్లు బాపిరాజు, బాలసుబ్రమణ్యం, ఆర్డబ్ల్యూఎస్ అధికారి టి శివప్రసాద్, ఆర్ అండ్ బి ఈఈ శ్రీనివాసరావు, సీపీఓ గణేష్, జాతీయ రహదారుల అధికారులు, వివిధ శాఖల ఇంజనీరింగ్ అధికారులు తదితరులు పాల్గొన్నారు.

వ్యాధులు రాకుండా చర్యలు : డిఎంహెచ్‌ఓ

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: గ్రామాల్లో వ్యాధులు వ్యాప్తి చెందకుండా చర్యలు తీసుకోవాలని డిఎంహెచ్ఓ గీతాబాయ్ సూచించారు. మండలంలోని కవుతరం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి జి.గీతాభాయ్ మంగళవారం తనిఖీ చేశారు. ఆరోగ్య కేంద్రంలో రికార్డులు తనిఖీ చేశారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారి శ్రావ్య, మాధవి, రాజేంద్రప్రసాద్ ఎ ప్రకాష్, ఉమామహేశ్వరరావు, చినబాబు పాల్గొన్నారు.

కేంద్ర బడ్జెట్‌పై నిరసన

ప్రజాశక్తి-గన్నవరం: కేంద్ర బడ్జెట్లో వ్యవసాయ రంగానికి జరిగిన అన్యాయంపై ఎపి రైతు సంఘం గన్నవరం మండల కమిటీ ఆధ్వర్యంలో మంగళవారం గన్నవరంలో నిరసన కార్యక్రమం నిర్వహించారు. గాంధీ బొమ్మ సెంటర్లో బడ్జెట్ నకలు పత్రాలను దహనం చేశారు. ఈ సందర్భంగా ఏపీ రైతు సంఘం జిల్లా నాయకులు సూరగాని సాంబశివరావు మాట్లాడుతూ ఇది కార్పొరేట్లకు ఊడిగంచేసే బడ్జెట్ అని విమర్శించారు. బడ్జెట్లో కేటాయించిన అరకొర నిధులతో వ్యవసాయ రంగాన్ని సంక్షోభం నుండి, రైతుల ఆత్మహత్యలను నివారించడం సాధ్యం కాదన్నారు. తక్షణం రైతు రుణమాఫీ చేయాలని డిమాండ్ చేశారు. కేంద్రంలోని మోడీ ప్రభుత్వం కార్పొరేట్లకు పన్ను రాయితీలు, రుణమాఫీలు చేస్తున్నారే కానీ దేశానికి తిండి పెట్టే రైతులను, వ్యవసాయం రంగాన్ని గాలికి వదిలేసిందని మండిపడ్డారు. ప్రస్తుత వ్యవసాయంలో కనీసం సాగు ఖర్చులు కూడా రాని పరిస్థితి ఏర్పడిందన్నారు. తక్షణమే కేంద్ర ప్రభుత్వం ప్రస్తుతం జరుగుతున్న పార్లమెంటు

సమావేశాల్లో రుణమాఫీ ఆత్మహత్యలనుండి రైతాంగాన్ని కాపాడాలని కోరారు. రైతాంగంపై భారాల మోపే విద్యుత్ బిల్లును వెంటనే ఉపసంహరించాలని డిమాండ్ చేశారు. గ్రామీణ ఉపాధి హామీ పనికి నిధులు కూడా తగ్గించేసిన ఘనత మోదీ ప్రభుత్వానికే దక్కుతుందని మండిపడ్డారు. వ్యవసాయరంగం సుడిగుండంలో కొట్టు మిట్టాడుతోందని తెలిపారు. ఈ కార్యక్రమంలో నక్కా రామారావు, అవుటపల్లి సాంబయ్య, కొలుసు శ్రీమన్నారాయణ, మల్లంపల్లి ఆంజనేయులు, చెరువుగట్టు ప్రసాద్, పఠాన్ సర్దార్, నల్లూరి ధర్మారావు, బడుగు మరియదాసు తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు

నూతన కమిటీ ఎన్నిక

ప్రజాశక్తి-కంకిపాడు: కంకిపాడు మండల యుటిఎఫ్ కౌన్సిల్ సమావేశం సోమవారం సాయంత్రం జరిగింది. ఈ కార్యక్రమానికి పిడిఎఫ్ ఎమ్మెల్సీ కెఎస్ లక్ష్మణరావు, మాజీ ఎమ్మెల్సీ బొడ్డు నాగేశ్వరరావు హాజరయ్యారు. విద్యారంగం పరిణామాలు అనే అంశంపై వారు మాట్లాడారు. ఈ సందర్భంగా సీనియర్ ఉపాధ్యాయులు యేసుదాసు, కాత్యాయనీదేవి, కనకదుర్గ, శాంతకుమారి, సుధాకర్, రాజ్యలక్ష్మి తదితరులను సన్మానించారు. అనంతరం రాష్ట్ర కార్యదర్శులు ఉమామహేశ్వరరావు, మనోహర్ మాట్లాడారు. కంకిపాడు మండల యుటిఎఫ్ ఎన్నికలను కనకారావు , లెనిన్‌బాబు, వరప్రసాద్ నిర్వహించారు. గౌరవ అధ్యక్షులుగా గోపాల్, అధ్యక్షులుగా బుచ్చయ్యబాబు, ప్రధాన కార్యదర్శి శ్రీనివాసరావు, ఉపాధ్యక్షులుగా వెంకటేశ్వరరావు, మల్లేశ్వరి, కోశాధికారిగా పుష్పలత ఎన్నికయ్యారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి జోగిరాజు, మండల ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

చెస్ విజేతలకు అభినందన

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండల స్థాయి చెస్ పోటీలలో గెలుపొందిన విజేతలను గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల హెచ్ఎం నిమ్మగడ్డ రవీంద్ర భవాని మంగళవారం అభినందించారు. బాలుర విభాగంలో ఆర్ దినేష్ (కేసరపల్లి) ప్రథమ స్థానం సాధించగా, ద్వితీయ స్థానం పి.మల్లికార్జున్ (గన్నవరం బాలుర ఉన్నత పాఠశాల) తతీయ స్థానం ఐ. జ్ఞానసుందర్ (పెద ఆవుటపల్లి) సాధించారు.అలాగే బాలికల విభాగంలో ప్రథమ స్థానం టి.పావని (గన్నవరం బాలికల ఉన్నత పాఠశాల) సాధించగా టి దీపిక (గొల్లనపల్లి) ద్వితీయ స్థానం, ఆర్. హేమ (కేసరపల్లి) తతీయ స్థానంలో నిలిచారు. విజేతలకు ప్రధాన ఉపాధ్యాయురాలు నిమ్మగడ్డ రవీంద్ర భవాని బహుమతులు అందజేశారు. ఈ కార్యక్రమంలో కె.వి.ఆర్ కిషోర్, నాగరాజు తదితరులు పాల్గొన్నారు.

మానసిక ఆరోగ్యానికి యోగా దోహదం

ప్రజాశక్తి-గుడ్లవల్లేరు: స్థానిక శేషాద్రి కళాశాలలో విద్యార్థులకు యోగ సాధనపై కార్యక్రమాన్ని మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ బుర్రా కరుణకుమార్ మాట్లాడుతూ మానసిక ఆరోగ్యానికి యోగా దోహదపడుతుందని అన్నారు. మానసిక ఒత్తిడులు, హృద్రోగం, రక్తపోటు, మధుమేహం, వంటి అనేక వ్యాధుల తీవ్రతను

తగ్గించడానికి యోగా ఉత్తమంగా తోడ్పడుతుందని యోగా గురువు వి.లీలావతి తెలిపారు. అనంతరం ఎస్ఐపి-24 కోఆర్డినేటర్ జ్ఞాపికను లీలావతికి అందజేశారు. అనంతరం మధ్యాహ్నం జాతీయ సేవా పథకం విధి విధాలను, సమాజం పట్ల విద్యార్థులకు ఉండవలసిన కనీస బాధ్యతలను, వివిధ సేవా కార్యక్రమ వివరాలను కళాశాల ఎన్. ఎస్. ఎస్. ప్రోగ్రాం అధికారి డాక్టర్ వి. నవీన్ కుమార్ తెలిపారు. ఈ కార్యక్రమంలో కళాశాల ఫిజికల్ డైరెక్టర్ ఎం.శివ శంకర్, వైస్ ప్రిన్సిపాల్స్ డాక్టర్ పి.కోదండ రామారావు, డాక్టర్ శాస్త్రి, యాజమాన్య సలహాదారులు డాక్టర్ పి.రవీంద్రబాబు, ఎస్ఐపి కోఆర్డినేటర్స్ డాక్టర్ శ్రీనివాస్, డాక్టర్ ఎస్.సురేష్ పాల్గొన్నారు.

పునాదిపాడులో చోరీ

ప్రజాశక్తి-కంకిపాడు: పునాదిపాడులోని ఓ ఇంట్లో సోమవారం చోరీ జరిగింది. కంకిపాడుకు చెందిన దేవరపల్లి పద్మ ఇంట్లోని బీరువా పగులకొట్టి 15 గ్రాముల బంగారం వస్తువులు చోరీకి గురయ్యాయి. ఉదయం ఆఫీస్ వెళ్లి అనంతరం రాత్రి 7 గంటలకు ఇంటికి వచ్చి చూసేసరికి బీరువా తలుపులు తెరిచి ఉన్నాయి. బీరువాలోని బంగారు వస్తువులు చోరీకి గురైనట్లు గుర్తించి ఆమె పోలీసులకు ఫిర్యాదు చేసింది. సంఘటన స్థలాన్ని కంకిపాడు ఎస్ఐ డి.సందీప్ పరిశీలించి కేసు దర్యాప్తు చేస్తున్నారు.

మాట్లాడుతున్న ఎంఎల్ఎ వసంత

మంజూరురైన నిధులను సద్వినియోగించుకోవాలి

ఎంఎల్ఎ వసంత

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ప్రభుత్వం మంజూరు చేస్తున్న నిధులను సద్విని యోగం చేసుకొని ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పించాలని మైలవరం శాసనసభ్యులు వసంత వెంకట కష్ణ ప్రసాద్ సూచించారు. విజయవాడ రూరల్ మండలం గొల్లపూడిలోని శాసనసభ్యుని వారి కార్యాలయంలో ఆయన మంగళవారం ఇబ్రహీంపట్నం మండలానికి చెందిన ఎన్డీఏ కూటమి నాయకులతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే కష్ణప్రసాదు మాట్లాడుతూ సమస్యల తీవ్రతను బట్టి జనసాంద్రత ఎక్కువగా ఉన్న ప్రదేశాల్లో నిధులను ఖర్చు చేయాలని సూచించారు. ఇబ్రహీంపట్నం మండలానికి రూ.5 కోట్లు మంజూరు అయినట్లు పేర్కొన్నారు. వీటిని సీసీ రోడ్లు, సీసీ డ్రెయిన్ల నిర్మాణం కోసం వెచ్చించాలన్నారు. ఇబ్రహీంపట్నం మండలంలో మొత్తం 34 బూత్ లు ఉన్నాయని, ఒక్కో బూత్ కు సుమారు రూ.15 లక్షల వరకు నిధుల సౌలభ్యం ఉంటుందన్నారు. **మైలవరం :** జి.కొండూరు మండలంలోని ఎన్డీఏ నేతలతో మంగళవారం స్థానిక శాసనసభ్యులు వసంత కృష్ణ ప్రసాద్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జి.కొండూరు మండల అభివృద్ధికి రూ.5 కోట్లు నిధులు మంజూరు అయ్యాయని సమస్య తీవ్రతను బట్టి అభివృద్ధి పనులు చేపట్టాలని సూచించారు.

హెల్మెట్ వాడకంపై అవగాహన

ప్రజాశక్తి - మైలవరం : ప్రతి ఒక్కరు హెల్మెట్ వాడటం వల్ల తమ విలువైన ప్రాణాలను కాపాడుకోవచ్చని మైలవరం సర్కిల్ ఎసిపి మురళీమోహన్ సూచించారు. ఉన్నతాధికారుల ఆదేశాల మేరకు మంగళవారం వాహనదారులకు స్థానిక ఎల్బీఆర్ సిఇ కళాశాల నుంచి హెల్మెట్ వాడటంపై అవగాహన ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ లైసెన్స్ లేకుండా హెల్మెట్ లేకుండా డ్రైవింగ్ చేయకూడదన్నారు. మైనర్లకు వాహనాలు ఇవ్వకూడదని తల్లిదండ్రులకు సూచించారు. ఈ కార్యక్రమంలో సిఐ కిషోర్, మైలవరం సర్కిల్ పరిధిలోని ఎస్సైలు పోలీస్‌పాల్గొన్నారు.

విద్యార్థికి ఎంఎల్ఎ అభినందన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : ఈనెల 21 నుండి 26 వరకు మధ్యప్రదేశ్ రాష్ట్రం ఇండోర్‌లో జరిగిన జాతీయస్థాయి మాస్టర్స్ పవర్ లిఫ్టింగ్ పోటీల్లో చిల్లకల్లు జడ్‌పిహెచ్‌ఎస్ స్కూల్‌కు చెందిన గంటా వెంకటేశ్వర్లు గోల్డ్‌మెడల్ సాధించారు. 83 కేజీలు కేటగిరిలో పోటీ చేసి బ్యాక్ స్క్వాడ్ విభాగంలో 220 కేజీలు ఎత్తి గోల్డ్ మెడల్, బెంచ్ ప్రెస్ విభాగంలో 125 కేజీలు బరువును ఎత్తి సిల్వర్ మెడల్‌ను సాధించారు. స్ట్రాంగ్ మెన్ ఆఫ్ ఇండియా సాధించారు. ఈ సందర్భంగా గంటా వెంకటేశ్వర్లు మంగళవారం ఎంఎల్ఎ శ్రీరాం రాజగోపాల్ తాతయ్యని వారి నివాసంలో మర్యాదపూర్వకంగా కలిశారు. ఎంఎల్ఎ గంటాను సన్మానించారు.

సైబర్ క్రైమ్ నివారణపై అవగాహన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: ఎన్టీఆర్ పోలీస్ కమిషనరేట్ జగ్గయ్యపేట సర్కిల్ పోలీస్ ఆధ్వర్యంలో మంగళవారం పట్టణంలో శుభమస్తు ఫంక్షన్ హాల్‌లో సైబర్ క్రైమ్స్ నివారణపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిథిగా శాసనసభ్యులు శ్రీరాం రాజగోపాల్ తాతయ్య పాల్గొని కార్యక్రమంలో పాల్గొన్న విద్యార్థిని విద్యార్థులకు సైబర్ క్రైమ్స్ పై అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో డిఎస్పి రవి కిరణ్, ఇతర పోలీసు అధికారులు పాల్గొన్నారు.

శానిటేషన్ డ్రైవ్ పనులు పరిశీలన

ప్రజాశక్తి - నందిగామ : పట్టణంలో పురపాలక సంఘ పరిధిలో 9వ వార్డు నందు జరుగుచున్న స్పెషల్ శానిటేషన్ డ్రైవ్ పనులను మునిసిపల్ కమీషనర్ కె.హేమ మాలిని మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా కమిషనర్ వర్షాకాలాన్ని దృష్టిలో వుంచుకొని హానికరమైన దోమల సంతాన ఉత్పత్తిని అడ్డుకునేలా డ్రెయిన్లను ఎప్పటికప్పుడు శుభ్రము చేయించాలని సిబ్బందికి ఆదేశాలు జారీ చేశారు.అనంతరం ప్రధాన డ్రెయిన్స్ నందు పూడిక తీయటలో భాగంగా 1వ వార్డు నందు పూడికలను తీయించారు. 1వ వార్డు నందు పాత బస్టాండ్ నందు కోటయ్య హోటల్ నుండి పబ్బతి అడితి వరకు పూడిక తీయించడం జరిగింది. సదరు పూడిక తీసి, వెంటనే తీయబడిన సిల్ట్ ను సదరు ప్రాంతము నుండి డంపింగ్ యార్డ్ కు తరలించారు. ఈ కార్యక్రమములో ఇంచార్జ్ శానిటరీ ఇన్స్పెక్టర్ గురునాథం, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

సీజనల్ వ్యాధులపై అవగాహన

ప్రజాశక్తి - రెడ్డిగూడెం : పారిశుధ్యంపై అవగాహనలో భాగంగా "కూనపరాజుపర్వ, మద్దులపర్వ, గ్రామాల్లో వైద్య శిబిరం నిర్వహించారు. ఈ కార్యక్రమంలో డాక్టర్. మణిబాబు, జ్వరం, ఒళ్ళునొప్పులు, కాళ్ళ వాపులు, తదితర వ్యాధులను, రోగులను పరీక్షలకు నిర్వహించి , మందులు అందజేశారు. కూనపరాజుపర్వ గ్రామంలో '72' మందికి పరీక్షలు చేసి మందులు అందజేశారు. జ్వరంతో ఉన్నవారికి రక్త పరీక్ష చేసి మందులు అందజేశారు. 'మద్దులపర్వ గ్రామంలో '64' మంది పరీక్షలు చేయించుకుని, మందులు తీసుకున్నారు. జ్వరంతో ఉన్న కేసులకు రక్త పరీక్షలు, నిర్వహించి, మందులు అందజేశారు. మిగిలిన అన్ని గ్రామాల్లో వైద్య శిబిరం ఎంఎల్ హెచ్‌పిలు, ఎఎన్ఎంలు, ఆశ కార్యకర్తల సహాయంతో దోమ లార్వాని గుర్తించడం, పరిసరాలు పరిశుభ్రంగా ఉండాలని, అనారోగ్యంతో ఉన్నవారికి, మందులు అందజేస్తున్నారు. ఈ సందర్భంగా డాక్టర్. మణిబాబు, మాట్లాడుతూ, వర్షా కాలంలో, ఇంటి పరిసరాలు, ఇంట్లో నీరు నిల్వ లేకుండా చూసుకోవాలని, పరిసరాలు పరిశుభ్రం గా ఉంచుకోవాలని, దోమతెరలు ప్రతి ఒక్కరు వాడాలని, వేడి వేడి ఆహార పదార్థాలు తీసుకోవాలని, కాచి చల్లార్చిన నీటినే, తీసుకోవాలని కోరారు.

మాదకద్రవ్యాలకు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - తిరువూరు : మాదక ద్రవ్యాలకు దూరంగా ఉండాలని, వాటిని సరఫరా, తయారీ, వినియోగం, క్రయవిక్రయాలు అన్నీ నేరాలుగా భావించబడతాయని ప్రిన్సిపల్ జూనియర్ సివిల్ జడ్జి కె.మోతిలాల్ పేర్కొన్నారు. తిరువూరు ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో మండల లీగల్ సర్వీస్ అథారిటీ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నిర్మూలన, హ్యూమన్ అక్రమ రవాణాపై బార్ అసోసియేషన్ అధ్యక్షులు వాకదాని లక్ష్మీ నారాయణ అధ్యక్షతన మంగళవారం న్యాయవిజ్ఞాన సదస్సు జరిగింది. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మాదక ద్రవ్యాలు అత్యంత ప్రమాదకరమైనవని, ఇవి మానవ జీవితాన్ని సర్వనాశనం చేస్తుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అడిషనల్ జూనియర్ సివిల్ జడ్జి ఎ.సింధూర అడిషనల్ పబ్లిక్ ప్రాసిక్యూటర్ షేక్ బడేమియా అసిస్టెంట్ ప్లీడర్ ఎం.రాము, లీగల్ ఎయిడ్ మెంబర్, మేకల నాగేంద్రప్రసాద్, సీనియర్ న్యాయవాదులు నాగుబండి. రామకృష్ణ, ఆనంద్ స్వరూప్, షేక్ సుభాని, రాంబాబు,చిరుమామిళ్ల వెంకటేశ్వరరావు, తిరువూరు సత్యనారాయణ తదితరులు ఉన్నారు.

వేదాద్రి ఎంపిపి స్కూల్ సందర్శన

ప్రజాశక్తి - జగ్గయ్యపేట: మండలంలోని వేదాద్రి మండల పరషత్ ప్రాథమిక పాఠశాలను మంగళవారం మండల విద్యాశాఖ అధికారి చిట్టిబాబు సందర్శించారు. ఈ సందర్భంగా విద్యార్థులకు విద్యకు సంబంధించి అనేక అంశాలను వివరించి, వారిలో చదువు పట్ల ఆసక్తిని కల్పించారు. పాఠశాల పని తీరుపై సంతృప్తి వ్యక్తపరిచారు. అనంతరం పాఠశాలలో జరిగిన ఆయుర్వేద క్యాంప్‌లో విద్యార్థులను స్వయంగా డాక్టర్‌కు చూపించి మందులు ఇప్పించారు. ఈ సదుపాయాన్ని గ్రామస్తులు అందరూ వినియోగించుకోవాలని గ్రామస్తులను కోరారు. ఈ కార్యక్రమంలో డిఅర్‌కృష్ణ మోహన్, ప్రధానో పాధ్యాయులు జి.ప్రవీణ్ కుమార్, ఎస్.వెంకటేశ్వరరావు, యోగ టీచర్ అశ్విని తదితరులు పాల్గొన్నారు.

ఇసుక తరలిస్తున్న వ్యక్తుల బైండోవర్

ప్రజాశక్తి - గంపలగూడెం: ఇటీవల కనుమూరు రేవు నుండి అక్రమంగా ఇసుక తరలిస్తున్న ట్రాక్టర్, యజమానులను అరెస్టు చేసి కేసు నమోదు చేసిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో 9 మంది యజమానులను మంగళవారం స్థానిక తహశీల్దార్ డి.సుగుణ ఎదుట బైండోవర్ చేశారు. తదుపరి చర్యలు కోర్టు పరిధిలో ఉంటాయని తహశీల్దార్ డి.సుగుణ పేర్కొన్నారు.

బదిలీ అయిన తహశీల్దార్‌కు వీడ్కోలు

ప్రజాశక్తి - గంపలగూడెం : స్థానిక తహశీల్దార్ డి.సుగుణ బదిలీ అయినారు. ఈ మేరకు తహశీల్దార్ కార్యాలయ సిబ్బంది విఆర్ఒ, విఆర్ఎలు సుగుణకు డిటి.రాధికారాణి అధ్యక్షతన వీడ్కోలు పలికారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ, ఆరు నెలలు తమ కార్యాలయంలో సమర్థవంతంగా విధులు నిర్వహించి, తమకు అందరికీ ఆదరాభిమానాలు పంచినందుకు అభినందనలు తెలిపారు.

కట్టలేరుపై మళ్లీ నిలిచిన రాకపోకలు

ప్రజాశక్తి - గంపలగూడెం : సోమవారం రాత్రి పడిన భారీ వర్షానికి మళ్లీ కట్టలేరు ఉధృతి పెరిగింది. దీనితో రాకపోకలకు అవకాశం లేదంటూ స్థానిక ఎస్ఐ ఎస్.శ్రీనివాస్ ప్రయాణికులకు సూచించారు. వంతెనకు ఇరువైపులా తమ సిబ్బందిని ఏర్పాటు చేసి రక్షణ చర్యలు చేపట్టారు.

విద్యార్థులకు వస్త్రాలు పంపిణీ

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు జిల్లా పరిషత్ బాలికోన్నత పాఠశాలలో సుమారు 560 మంది విద్యార్థినులకు ఎంఎల్ఎ కొలిక పూడి శ్రీనివాసరావు వితరణగా నూతన వస్త్రాలను మంగళవారం పంపిణీ చేశారు. చదువుతో పాటు అన్ని రంగాల్లో రాణించి ఉన్నత శిఖరాలను చేరాలని ఆయన బాలికలకు సూచించారు. అనంతరం ప్రధానోపాధ్యా యులు రాజుతో కలిసి మొక్కలు నాటారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఐ సత్యనారాయణ, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

గుర్తుతెలియని మృతదేహం లభ్యం

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నంలోని విటిపిఎస్ కూలింగ్ కెనాల్ స్టేజ్ 2 గేట్ వద్ద మంగళవారం ఒక గుర్తు తెలియని వ్యక్తి మృతదేహం లభ్యమైనట్లు ఇబ్రహీంపట్నం సిఐ ఎం.సత్యనారాయణ తెలిపారు. ఎత్తు సుమారు 5, 6 అడుగులు వయసు సుమారు 25 నుంచి 30 సంవ్సరాల మధ్య ఉంటుందన్నారు. నలుపు రంగు పై తెలుపు రంగు బొమ్మ గల ఫుల్ హ్యాండ్ టీ షర్ట్, వెలసిన నీలం రంగు ప్యాంట్ ధరించి ఉన్నట్లు తెలిపారు. మతదేహం ఆచూకీ తెలిసినవారు ఇబ్రహీంపట్నం పోలీస్ వారికి తెలియచేయాలని కోరారు.

భవనం ఆక్రమణపై ఫిర్యాదు

ప్రజాశక్తి - గంపలగూడెం: దశాబ్ద కాలంగా ప్రభుత్వ భవనం ఇతరుల ఆక్రమణలో ఉందని గాదవారిగూడెం గ్రామ సర్పంచ్ చెన్నా శ్రీనివాసరావుతో పాటు ఆ గ్రామానికి చెందిన పలువురు ఫిర్యాదు చేశారు. మంగళవారం స్థానిక ఎంపిడిఒ పివిఎస్ నాగేశ్వరరావుకు లిఖితపూర్వకంగా అందజేశారు. ప్రభుత్వ నిధులతో నిర్మించిన ఆ భవనాన్ని గ్రామానికి చెందిన ఓ ప్రైవేటు వ్యక్తి అనుభవిస్తున్నట్లు అందులో వివరించారు. ఆ భవనాన్ని ప్రజా అవసరాలకు వినియోగించాలని ఫిర్యాదుదారులు కోరారు. ఈ కార్యక్రమంలో జనసేన మండల అధ్యక్షుడు చింతలపాటి వెంకటకృష్ణ తదితరులు ఉన్నారు.


వినతిపత్రం ఇస్తున్న దృశ్యం

ఆర్థికసాయం

ప్రజాశక్తి - వన్‌టౌన్ : సోమవారం గుండెపోటుతో మృతిచెందిన గుడిమెట్ల ఆశమ్మ కుటుంబానికి ఎంఎల్ఎ సుజనాచౌదరి కార్యాలయ సిబ్బంది మంగళవారం ఆర్థిక సాయం అందజేశారు. ఎంఎల్ఎ ఆదేశాల మేరకు టిడిపి 47వ డివిజన్ అధ్యక్షులు నాగోతి రామారావుతో కలిసి పరామర్శించారు. నిరుపేద అయిన గుడిమెట్ల ఆశమ్మ కుటుంబానికి ఆర్థిక సాయం అందజేయాలని నాగోతి రామారావు సుజనా దృష్టికి తీసుకెళ్లగా ఈ మేరకు మట్టి ఖర్చుల నిమిత్తం రూ.5 వేలు సాయం అందజేశారు.

విద్యావేత్త డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి జయంతి

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : కొండపల్లి పట్టణ జన విజ్ఞాన వేదిక కమిటీ ఆధ్వర్యంలో డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి జయంతి కార్యక్రమం కొండపల్లిలోని నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్‌లో మంగళవారం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి విద్యావేత్త, సంఘసంస్కర్త అనే అంశంపై సెమినార్ నిర్వహించారు. జన విజ్ఞాన వేదిక కొండపల్లి శాఖ అధ్యక్షులు ఎస్.నాగరాజు అధ్యక్షతన జరిగిన ఈ సమావేశంలో డాక్టర్ మోహన్‌రావు మెమోరియల్ హాస్పిటల్ డాక్టర్ మామిడి శీతారామారావు మాట్లాడుతూ డాక్టర్ ముత్తు లక్ష్మీరెడ్డి 1886 పుదుకొటై తమిళనాడులో జన్మించారన్నారు. 1912లో ఎంబిబిఎస్ ఎన్ఎంఎస్సి మద్రాస్ లో చదివారు. 1927లో మొట్టమొదటి శాసన మండలిలో సభ్యురాలుగా మద్రాస్ అసెంబ్లీలో పనిచేశారని గుర్తు చేశారు. 1954లో అడియార్ క్యాన్సర్ ఇన్స్టిట్యూట్‌ను స్థాపించారన్నారు. ఈమె విద్యావేత్తగా, సంఘసంస్కర్తగా స్త్రీల హక్కుల ఉద్యమ కారిణి గా పని చేశారన్నారు. ఈ కార్యక్రమంలో జె వి వి కొండపల్లి శాఖ కార్యదర్శి మరియు నాగార్జున ఇంగ్లీష్ మీడియం స్కూల్ హెచ్ ఎం సర్దార్ సాహెబ్, పాఠశాల విద్యార్థులు పాల్గొన్నారు.

మురుగునీరు తొలగింపు

ప్రజాశక్తి - గంపలగూడెం : పది రోజులుగా పడిన వర్షాలతో పల్లె ప్రజలు మురుగునీటితో సతమతమవుతున్నారు. ఈ పరిస్థితుల్లో అటు అధికారులు, ఇటు నాయకులు గ్రామాలను సంపూర్ణ పారిశుధ్యం దిశగా మలిచేందుకు శ్రీకారం చుట్టారు. అందులో భాగంగా కొత్తపల్లి గ్రామంలో మంగళవారం బిసి కాలనీలో మురుగు కాలువలు పునరుద్ధరణ, తరలింపు చేపట్టారు. గ్రామంలో ఎక్కడ చూసినా ఇదే పరిస్థితి నెలకొంది. స్థానిక గ్రామ కార్యదర్శి తెల్లూరి మురళి ఈ మురుగునీటి తరలింపునకు శ్రీకారం చుట్టారు. మరో నాలుగు రోజుల్లో గ్రామం మొత్తం ఈ పనులు నిర్వహించి, పూర్తి చేస్తామని వివరించారు.

దోసకాయలు పంపిణీ

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణ మున్సిపల్ రైతుబజార్‌లో రెండో రోజు మంగళవారం దోసకాయలను ఉచితంగా పంపిణీ చేశారు. రెండో రైతుబజార్‌కు వినియోగదారులను ఆకర్షించేందుకు జగ్గయ్యపేట ఎమ్మెల్యే శ్రీరాం తాతయ్య సూచనల మేరకు ఎస్టేట్ ఆఫీసర్ వెంకటరమణ, పట్టణ టిడిపి ప్రధాన కార్యదర్శి మైనేని రాధాకృష్ణ, పదో వార్డు కౌన్సిలర్, నియోజకవర్గ తెలుగు మహిళ అధ్యక్షురాలు కన్నెబోయిన రామలక్ష్మి వినియోగదారులకు ఉచితంగా అందజేశారు. దోస కాయలను ఉచితంగా పంపిణీ చేయడం పట్ల వినియోగదారులు సంతోషం వ్యక్తం చేశారు.

ఉద్యోగాల కల్పనకు ప్రణాళిక : కలెక్టర్

మాట్లాడుతున్న కలెక్టర్ బాలాజీ

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): కృష్ణాజిల్లాలో యువతకు ఉపాధి కల్పించే దిశగా జిల్లా నైపుణ్యాభివృద్ధి ప్రణాళికను రూపొందించాలని జిల్లా జాయింట్ కలెక్టర్ గీతాంజలి శర్మ, జిల్లా వత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు.మంగళవారం, కలెక్టరేట్ ఆవరణలోని జాయింట్ కలెక్టర్ ఛాంబర్ నందు వర్చువల్ కాన్ఫరెన్స్ ద్వారా జిల్లా జాయింట్ కలెక్టర్, జిల్లా వత్తి నైపుణ్య అభివృద్ధి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు.ఈ సమావేశంలో జిల్లా నైపుణ్య అభివృద్ధి కార్యాచరణ ప్రణాళికల గురించి చర్చించారు .ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ మాట్లాడుతూ, జిల్లాలో నిరుద్యోగ యువత, వారు కోరుకుంటున్న రంగంలో దానికి అనుగుణంగా నైపుణ్యాలను పెంపొందించి, వారికి ఉపాధి అవకాశాలను కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. ప్రభుత్వ ఆదేశాలకనుగుణంగా, జిల్లాలో స్కిల్ సెన్సస్ నిర్వహించి, జిల్లాలో పదవ తరగతి, ఇంటర్మీడియట్, డిగ్రీ, డిప్లొమా, ఇంజనీరింగ్ కోర్సులు చేసిన వారిని గుర్తించి వారికి అవసరమైన నైపుణ్య శిక్షణ కార్యక్రమాలు నిర్వహించాలని జాయింట్ కలెక్టర్ ఆదేశించారు.అలాగే, జిల్లాలో ఉన్న పెద్ద పరిశ్రమలు, కంపెనీలకు, వ్యాపార సంస్థలను సంప్రదించి, వారి అవసరాలకనుగుణంగా, డిమాండ్ ఉన్న కోర్సులను గుర్తించి, జిల్లాలో ఉన్న నిరుద్యోగులకు నైపుణ్య శిక్షణ ఇప్పించి, వారికి ఆయా కంపెనీల్లో ఉద్యోగాలు ఇచ్చే విధంగా చర్యలు తీసుకోవాలని జాయింట్ కలెక్టర్ పరిశ్రమలు, ఎంప్లాయిమెంట్, డిఆర్డిఏ అధికారులను ఆదేశించారు.

ఇంటి వద్దకే పింఛన్లు అందజేయాలి

జిల్లాలో ఎన్‌టిఆర్ భరోసా పింఛన్ల పంపిణీని ఆగస్టు ఒకటో తేదీ ఆరు గంటలకే ప్రారంభించాలని జిల్లా కలెక్టర్ డికె బాలాజీ అధికారులను ఆదేశించారు. రాష్ట్ర ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి నీరబ్ కుమార్ ప్రసాద్ మంగళవారం పింఛన్ల పంపిణీపై రాష్ట్ర సచివాలయం నుండి జిల్లా కలెక్టర్లతో వీడియో సమావేశం నిర్వహించారు. జిల్లా కలెక్టర్ అధికారులతో కలిసి కలెక్టరేట్ నుండి వీడియో సమావేశంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ఆగస్టు నెలకు 2,40,939 మంది లబ్ధిదారులకు రూ.102.16 కోట్లు పంపిణీ చేయవలసి ఉందన్నారు. ఇందుకోసం జిల్లాలో 25 మండలాలు, మచిలీపట్నం నగరపాలక సంస్థతో పాటు 4 మున్సిపాలిటీలు, 507 గ్రామ వార్డు సచివాలయాలు, 4331 మంది సచివాలయ ఉద్యోగులతో లబ్ధిదారుల ఇళ్ల వద్దే పంపిణీకి ఏర్పాటు చేసినట్లు తెలిపారు. ఆగస్టు 1వ తేదీనే 96శాతం పంపిణీ, 2వ తేదీతో నూరు శాతం పింఛన్ల పంపిణీ పూర్తి చేయాలన్నారు. పింఛన్ల పంపిణీలో గత నెలలో ఎదురైన సమస్యలు పునరావృతం కాకుండా చూడాలని, పింఛన్ల పంపిణీలో ఎవరైనా అవకతవకలకు పాల్పడితే కఠిన చర్యలు తీసుకోవడం జరుగుతుందన్నారు.

కేంద్ర బడ్జెట్ ప్రతులు దహనం

ప్రజాశక్తి-గుడివాడ రూరల్: కేంద్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన ప్రజా వ్యతిరేక బడ్జెట్‌ను వ్యతిరేకిస్తూ గుడివాడ తహశీల్దార్ కార్యాలయం ముందు ప్రజాసంఘాల ఆధ్వర్యంలో మంగళవారం నిరసన తెలిపారు. ఈ సందర్భంగా బడ్జెట్ ప్రతులను దహనం చేశారు. ఈ కార్యక్రమంలో సిఐటియు జిల్లా ఉపాధ్యక్షులు ఆర్‌సిపి రెడ్డి, పట్టణ కార్యదర్శి టి.లక్ష్మణరావు, రైతు సంఘం సీనియర్ నాయకులు నీలం మురళీకృష్ణారెడ్డి, ఉమామహేశ్వర, శివ నాగమల్లేశ్వరరావు, రాంబాబు, ఐద్వ నాయకురాలు పి రజిని, బి అరుణ, ప్రభుదాసు, కోరుమల్లి వెంకటేశ్వర తదితరులు పాల్గొన్నారు.

5 వరకు జనసేన సభ్యత్వ నమోదు

ప్రజాశక్తి-మచిలీపట్నం రూరల్: జనసేన పార్టీ క్రియాశీలక సభ్యత్వ నమోదు గడువు ఆగస్టు 5 వరకు పొడిగించారని మచిలీపట్నం జనసేన పార్టీ ఇంచార్జి బండి రామకృష్ణ తెలిపారు. ఇప్పటివరకు మచిలీపట్నం నియోజకవర్గంలో ఏడు వేలకు పైగా సభ్యత్వాలు నమోదయ్యాయని పేర్కొన్నారు. సభ్యత్వాల నమోదులో కృష్ణాజిల్లాలో మచిలీపట్నం నియోజకవర్గం అగ్రస్థానంలో ఉంటుందని గడ్డంరాజు ఆశాభావాన్ని వ్యక్తం చేశారు.

బిసి హాస్టల్‌కు ఫ్యాన్లు బహూకరణ

ప్రజాశక్తి-మోపిదేవి: మోపిదేవి మండలంలోని టోల్ ప్లాజా పక్కన ఉన్న బీసీ బాలుర వసతి గృహ విద్యార్థులకు కావలసిన అవసరాలను గుర్తించి జనసేన నాయకులు రాయపూడి వేణుగోపాలరావు తన వంతుగా రెండు ఫ్యాన్లు బహుకరించారు. ఈ కార్యక్రమంలో బోగిరెడ్డి సాంబయ్య, మెరకనపల్లె నరేష్, జనసేన పార్టీ నాయకులు బాధర్ల లోలక్ష నాయుడు, రేపల్లె నాగేంద్ర బాబు, అర్జా ఏడుకొండలు పాల్గొన్నారు.

రోడ్డు బురదమయం

ప్రజాశక్తి-గన్నవరం: రోడ్డంతా ఎర్ర బురద.. కాలు వేయలేని పరిస్థితి..డ్రైనేజీ గట్టు మీదే నడక.. ఆదమరిస్తే బురదలో పడిపోవాల్సిందే.. ఇది గన్నవరం మండలం తెంపల్లిలోని ప్రధాన రహదారి పరిస్థితి. రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు తెంపల్లి నుండి బల్లిపర్రు వెళ్లే ప్రధాన రహదారి బురదమయంగా మారింది. ద్విచక్ర వాహనాలు జారి పడిపోతున్నాయి. కిందపడితే మొత్తం ఎర్ర రంగులోకి మారుతున్నారు. రోడ్డుపల్లంగా ఉందని గ్రావెల్ తోలి వదిలేశారు. వర్షం పడితే ఎర్ర బురద దెబ్బకు నడవలేని దుస్థితి ఉందని స్థానికులు చెబుతున్నారు. ఈ రోడ్డు సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకోవాలని ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావును కోరుతున్నారు. రోడ్డు పక్కనే నిర్మించిన డ్రైనేజీ కూడా లెవెల్ లేకపోవడంతో మురుగంత ఎక్కడికి అక్కడే నిలిచిపోతుంది. పరిస్థితి ఇలాగే ఉంటే మరోసారి డయేరియా వస్తుందని గ్రామస్తులు ఆందోళన చెందుతున్నారు. గతంలో రెండు సార్లు ఇదే గ్రామంలో డయేరియా సోకి ఆరుగురు చనిపోయారు. ఈ గ్రామ అభివృద్ధికి అధికారులు మాటలు చెప్పడం తప్ప చేతల్లో ముందుకు రావడం లేదని ప్రజాప్రతినిధులు అంటున్నారు.

ఆయుధ ఉత్పత్తి కోసమే పాలస్తీనాపై యుద్ధం

ప్రజాశక్తి-చల్లపల్లి: సామ్రాజ్యవాదులు ఆయుధ ఉత్పత్తిని అభివృద్ధి చేసుకునేందుకే పాలస్తీనాపై యుద్ధాన్ని ప్రోత్సహిస్తున్నారని జీవిత బీమా ఉద్యోగుల జోనల్ కార్యదర్శి కిషోర్‌కుమార్ అన్నారు. 'పాలస్తీనాపై యుద్ధం ఎందుకు ? ఎవరికి లాభం' అనే అంశంపై స్థానిక గుంటూరు బాపనయ్య శ్రామిక భవనంలో మంగళవారం సిఐటియు ఆధ్వర్యంలో సదస్సు నిర్వహించారు.

ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ పాలస్తీనాపై ఇజ్రాయిల్ చేస్తున్న దమనకాండ దుర్మార్గమైన చర్య అన్నారు. ఎక్కడ యుద్ధాలు జరిగిన ప్రజలకు నష్టమని వివరించారు. సమస్యలను చట్టాల ద్వారా పరిష్కరించాలని తప్ప యుద్ధాల ద్వారా కాదన్నారు. ఇజ్రాయిల్ ప్రధాని ఉనికిని కాపాడుకోవడానికి దేశ ప్రజలను రెచ్చగొట్టి పాలస్తీనాపై దమనకాండ నిర్వహిస్తున్నారన్నారు. అమెరికా అండతోనే పాలస్తీనాపై ఇజ్రాయిల్ యుద్ధానికి కాలు దువ్వుతుందన్నారు.. మానవాళిపై జరుగుతున్న దమనకాండను ఖండించాలని, సమస్య పరిష్కారానికి ప్రపంచ దేశాలు కృషి చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు మహమ్మద్ కరీముల్లా తదితరులు పాల్గొన్నారు.

పంచాయతీ కార్యదర్శిపై చర్యలు తీసుకోవాలి

ప్రజాశక్తి-గన్నవరం

తెంపల్లి గ్రామపంచాయతీలో సర్పంచ్, కార్యదర్శి (గ్రేడ్ 5) కి మధ్య నెలకొన్న విభేదాలు తారాస్థాయికి చేరాయి. విధుల నిర్వహణలో నిర్లక్ష్యం వహిస్తున్న పంచాయతీ కార్యదర్శి, సచివాలయ సిబ్బందిపై తగిన చర్యలు తీసుకోవాలని మంగళవారం తెంపల్లి సర్పంచ్ కొలుసు శిరీష మండల పరిషత్ అభివృద్ధి అధికారి సత్యకుమార్‌కు ఫిర్యాదు ఇచ్చారు. తెంపల్లి గ్రామ సచివాలయం కార్యదర్శి, సిబ్బంది సమయానికి ఆఫీసుకు హాజరు కావడంలేదని, రిజిష్టర్లు సరిగ్గా నిర్వహించడం లేదని, సమస్యల పరిష్కారానికి చొరవ చూపడంలేదని, పన్నుల వసూళ్లలో నిర్లక్ష్యం వహిస్తున్నారని, ఈ విషయాలపై విచారించి తగు చర్యలు తీసుకోవాలని కోరారు.

విద్యుద్ఘాతంతో నాలుగు పూరిళ్లు దగ్ధం

ప్రజాశక్తి-ఘంటసాల: ఘంటసాల ఎస్సీ కాలనీలో సోమవారం అర్ధరాత్రి విద్యుత్ షార్ట్ సర్క్యూట్ కారణంగా జరిగిన అగ్ని ప్రమాదంలో అమృత నాంచారమ్మ, అమృత బుడ్డెమ్మ, అమృత వెంకమ్మ, అమృత ఏసుకు చెందిన నాలుగు పూరిళ్లు పూర్తిగా కాలిపోయాయి. సమాచారం తెలుసుకున్న సర్పంచ్ బి. వెంకటేశ్వరమ్మ, ఇన్చార్జి తహసీల్దార్ చప్పిడి చిట్టి బాబు సంఘటనా స్థలానికి చేరుకుని కాలిపోయిన గహాలను పరిశీలించి ఒక్కొక్క కుటుంబానికి 13 కేజీల బియ్యం చొప్పున పంపిణీ చేశారు. అగ్ని ప్రమాద విషయం తెలుసుకున్న నియోజకవర్గ యువనాయకులు మండలి వెంకట్రామ్ బాధితులను పరామర్శించారు. అమతం నాంచారమ్మ, అమతం బుడ్డెమ్మ, అమతం యేసమ్మ, అమతం వెంకమ్మ కుటుంబాలకు దుప్పట్లు, చీరలు, నూతన వస్త్రాలు, ఒక్కొక్కరికి రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు. దీంతోపాటు టీడీపీ మండల అధ్యక్షులు తుమ్మల చౌదరిబాబు రూ.2,500 చొప్పున ఆర్థిక సహాయం అందచేశారు.

ఈ సందర్భంగా వెంకట్రామ్ మాట్లాడుతూ అవనిగడ్డ ఎమ్మెల్యే మండలి బుద్ధప్రసాద్ సూచనల మేరకు అధికారులు అగ్ని ప్రమాద బాధితులకు ప్రభుత్వం ద్వారా పక్కా గృహాల మంజూరుకు ప్రతిపాదనలు పంపి సాధ్యమైనంత త్వరగా ఇళ్ళే విధంగా కృషి చేస్తున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో టీడీపీ మండల కార్యదర్శి తుమ్మల చౌదరి బాబు పాల్గొన్నారు.

పేదలకు మెరుగైన వైద్యం : మండలి

ప్రజాశక్తి-అవనిగడ్డ: పేదలకు మెరుగైన వైద్య సేవలు అందించాలని ఎమ్మెల్యే మండలి బుద్ధ ప్రసాద్ సూచించారు. మంగళవారం నాగాయలంకలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని బుద్ధ ప్రసాద్ పరిశీలించారు.

ఈ సందర్భంగా రోగులతో సిబ్బందితో మాట్లాడి వైద్య సేవలు అందిస్తున్న తీరుపై ఆరా తీశారు. ఆసుపత్రిలో సౌకర్యాలు పరికరాల పరిస్థితిని పరిశీలించారు. మందుల స్టాకు వైద్య పరికరాలు అవసరమైన స్థాయిలో ఉన్నాయా లేదా అనే అంశాన్ని అడిగి తెలుసుకున్నారు. అదే విధంగా ఆసుపత్రిలో సిబ్బంది సంఖ్య ఖాళీల గురించి ఆరా తీశారు. ఒక స్టాఫ్ నర్స్ పోస్టు భర్తీ చేయవలసి ఉందని సిబ్బంది తెలిపారు. ఈ సందర్భంగా బుద్ధ ప్రసాద్ వైద్యులకు పలు సూచనలు చేశారు. వ్యవసాయ పనులు మొదలైన నేపథ్యంలో వ్యవసాయ కార్మికులు పాముకాట్లకు గురైతే తక్షణమే చికిత్స అందించే ఏర్పాట్లపై సిబ్బందిని ప్రశ్నించారు. ఈ కార్యక్రమంలో గుడివాడ శేషుబాబు పాల్గొన్నారు.

పార్టీలకతీతంగా అభివృద్ధి : వర్ల

ప్రజాశక్తి-పెదపారుపూడి: మండల పరిషత్ సర్వసభ్య సమావేశం స్థానిక ఎంపిడిఒ కార్యాలయంలో ఎంపీపీ గోగం సురేష్ అధ్యక్షత మంగళవారం నిర్వహించారు.

ఈ సందర్భంగా ఎమ్మెల్యే వర్ల కుమార్‌రాజా మాట్లాడుతూ పార్టీలకతీతంగా గ్రామీణ ప్రాంతాల అభివృద్ధికి సహకరించాలన్నారు. పెదపారుపూడి అభివృద్ధికి సంబంధించి ప్రణాళికలు తయారు చేయాలని అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీవో టి.సీతామహాలక్ష్మి పాల్గొన్నారు. అనంతరం ఎమ్మెల్యేను సత్కరించారు.

సమస్యలు పరిష్కరించాలని వినతి

ప్రజాశక్తి-తోట్లవల్లూరు: సమస్యలను పరిష్కరించాలని బొడ్డపాడు గ్రామ సర్పంచ్ మూడే శివశంకర్ పామర్రు శాసనసభ్యులు వర్ల కుమార్ రాజాతో కలిసి కృష్ణాజిల్లా కలెక్టర్ బాలాజీకి మంగళవారం వినతిపత్రం అందజేశారు. అంతర్గత రోడ్లు, డొంక రోడ్ల నిర్మాణం, శ్మశానవాటికల అభివృద్ధి, కరెంట్ సబ్ స్టేషన్ ఏర్పాటు, బందరు కాలువ, పుల్లేరు కాల్వపై వంతెనల నిర్మాణం తదితర సమస్యలపై వినతిపత్రం అందించినట్లు తెలిపారు.

ఎపిపిఎస్‌సి పరీక్షలకు ఏర్పాట్లు

ప్రజాశక్తి-కలెక్టరేట్ (కృష్ణా): ఏపీపీఎస్సీ డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణకు పకడ్బందీ ఏర్పాట్లు చేయాలని జిల్లా రెవెన్యూ అధికారి కె.చంద్రశేఖరరావు అధికారులకు సూచించారు. మంగళవారం ఆయన కలెక్టరేట్‌లోని తన ఛాంబర్ లో ఏపీపీఎస్సీ, పోలీస్, మెడికల్, విద్యుత్ శాఖ అధికారులతో మే 2024 సెషన్ కు సంబంధించిన ఏపీపీఎస్సీ డిపార్ట్మెంటల్ పరీక్షల నిర్వహణపై సమీక్షించారు. పెనమలూరు మండలం కానూరు గ్రామంలోని అయాన్ డిజిటల్ జోన్ సెంటర్లో బుధవారం ఉదయం 10 నుండి మధ్యాహ్నం 12 గంటల వరకు ఈ పరీక్ష జరుగుతుందని తెలిపారు. ఈ సమావేశంలో కె ఆర్ ఆర్ సి డిప్యూటీ కలెక్టర్ శ్రీదేవి, ఏపీపీఎస్సీ, ఆయా శాఖల అధికారులు పాల్గొన్నారు.

తెంపల్లిలో వెలగని వీధిదీపాలు

ప్రజాశక్తి-గన్నవరం: గన్నవరం మండలం తెంపల్లిలో ఎల్ఈడి లైట్లు వెలగడం లేదని స్థానికులు చెబుతున్నారు. గంగిరెడ్డుల కాలనీ, బిసి కాలనీ, రామాలయం రోడ్డు, బల్లిపర్రు రోడ్డు, ముద్దరబోయిన కాలనీ ఏరియాల్లో వీధుల్లో కొన్ని లైట్లు వెలగడం లేదు. దీంతో వీధులు చీకటి మయంగా మారుతున్నాయని మహిళలు తెలిపారు. మైనర్ పంచాయతీ అవడంతో నిధులే క పనులు సక్రమంగా జరడం లేదనే వాదనుంది. ఊరంతా ఎల్ఈడి వెలుగుల్లో మెరిసి పోవాలని ఎల్ ఈడీలు వేశారు. ట్యూబ్ లైట్లన్నీ తొలగించారు. కొద్ది రోజులుగా లైట్లు రిపేర్లకు గురై వెలగడం లేదు. లైట్లు బాగు చేసే వర్కర్లు పంచాయతీల్లో లేరు. లైట్లు నిర్వాహణ బాధ్యత తను కాంట్రాక్టర్ కు అప్పగించడంతో వారే వచ్చి రిపేర్లు చేయాలని కార్యదర్శి చెబుతున్నారు. కానీ నెలలు గడుస్తున్నా కాంట్రాక్టర్ రావడం లేదు. ఫోన్ చేసినా స్పందించడం లేదు. లైట్లు రిపేర్లు చేయమని ఎవరిని అడగాలో తెలియడం లేదని అంటున్నారు. గ్రామస్తులు ఉన్నతాధికారులకు చెప్పినా ఎవ్వరూ స్పందించడం లేదని జనాలు విమర్శిస్తున్నారు. జనాలు చీకట్లో ఇబ్బందులు పడుతున్నామని వాపోతున్నారు. ఇప్పటికైనా లైట్లు బాగు చేయాలని కోరుతున్నారు.

జాతీయ జల్ జీవన్ మిషన్ సభ్యుల పర్యటన

ప్రజాశక్తి - వీరులపాడు : మండలంలో పొన్నవరం చెన్నారావు పాలెం గ్రామపంచాయతీ పరిధిలోని తిమ్మాపురం గ్రామాల్లో జాతీయ జల జీవన్ మిషన్ సభ్యులు పి.ముసలి రెడ్డి, ఎన్.భరత్ మంగళవారం మండలంలో పర్యటించారు. పొన్నవరం, తిమ్మాపురం గ్రామాలను సందర్శించారు. ఈ సందర్భంగా గ్రామాల్లో పర్యటించి నీటి నాణ్యత పి.హెచ్, క్లోరిన్ పరీక్షలను ప్రాథమిక పాఠశాల, అంగన్వాడీ, వేర్వేరు ఇళ్ళలో తనిఖీలను నిర్వహించి సంతృప్తిని వ్యక్తపరిచారు. ఈ కార్యక్రమంలో గ్రామ సర్పంచ్ పోడగిరి రాజశ్రీ, ఆర్.డబ్ల్యు.ఎస్, డి.ఈ.ఈ డి.ఆర్.ఎల్.ఎన్ ప్రసాద్, మండల ఎ.ఈ.ఈ క్రిష్ణ కిషోర్, ఎన్టీఆర్ జిల్లా జె జె.ఎం కో.ఆర్డినేటర్లు ఎమ్. సుగుణారావు, బి.శ్రీధర్, పంచాయితీ కార్యదర్శి ఎన్. ప్రియంక, ఇంజనీరింగ్ అసిస్టేంట్ కార్తీక్, వైద్య సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

వైద్య శిబిరాన్ని సందర్శించిన డిఎంహెచ్‌ఒ

ప్రజాశక్తి - మైలవరం : గ్రామాల్లో సీజనల్ వ్యాధులు ప్రబలకుండా అన్ని జాగ్రత్తలు తీసుకుంటున్నట్లు జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని డాక్టర్ ఎం.సుహాసిని వెల్లడించారు. ఫీవర్ సర్వేల్లో భాగంగా మండలంలోని వెల్వడం గ్రామంలో ఆరోగ్య సిబ్బంది లార్వాను గుర్తించడం, వైరల్ ఫీవర్ నమోదైన దృష్ట్యా ఉచిత వైద్య శిబిరాన్ని ఏర్పాటు చేశారు. మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారిని తన పర్యటనలో భాగంగా మంగళవారం వెల్వడంలో ఏర్పాటు చేసిన వైద్య శిబిరాన్ని సందర్శించి సర్వే, సర్వే వివరాలను జ్వర పీడిత కేసులను సిబ్బందిని అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ సీజనల్ వ్యాధులు వ్యాప్తి చెందకుండా ముందస్తుగా అన్ని చర్యలు తీసుకున్నామని అవసరమైన చోట వైద్య శిబిరాలను ఏర్పాటు చేసి జ్వరాల బారిన పడిన వారికి అన్ని రకాల వైద్య సేవలు అందిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా మలేరియా అధికారి డా.మోతి బాబు,చంద్రాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డా.సునీల్ పాల్గొన్నారు.

అక్రమంగా ఇసుక తరలింపు

ప్రజాశక్తి - జగ్గయ్యపేట : పట్టణంలోని శాంతి నగర్‌లో అనధికారికంగా ఇసుకను జెసిబి మిషన్ సహాయంతో లోడింగ్ చేస్తున్న వ్యక్తిని సోమవారం రాత్రి జగ్గయ్యపేట స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో స్టేషన్ ఇన్‌స్పెక్టర్ ఎస్.మణికంఠ రెడ్డి, సిబ్బంది అదుపులోనికి తీసుకున్నారు. పట్టణంలో శాంతి నగర్‌లో నివాసం ఉంటున్న పగడాల శ్రీనివాస రెడ్డి అనే వ్యక్తి తన స్థలంలో అనధికరికంగా 40 టన్నులు ఇసుకను నిల్వ ఉంచి రాత్రి సమయంలో దానిని జెసిబి మిషన్ సహాయంతో బయటకు తరలించేందుకు ప్రయత్నిస్తుండగా స్పెషల్ ఎన్‌ఫోర్స్‌మెంట్ బ్యూరో జగ్గయ్యపేట వారు దాడిచేసి పట్టుకున్నారు. తదుపరి టిప్పర్ యజ మానిని, టిప్పర్ డ్రైవర్‌ను, జెసిబి ఆపరేటర్‌ను అదుపు లోకి తీసుకొని 30 టన్నులు ఇసుకతో సహా టిప్పర్‌ను, జెసిబి మిషన్‌ను స్వాధీనం చేసుకొని తదుపరి చర్యల నిమిత్తం జగ్గయ్యపేట టౌన్ పోలీస్ స్టేషన్‌కు తరలించినట్లు తెలిపారు.

పనులను పరిశీలించిన టెక్నికల్ కమిటీ

ప్రజాశక్తి , వన్‌టౌన్ : శ్రీ దుర్గా మల్లేశ్వర స్వామి వార్ల దేవసానము, ఇంద్రకీలాద్రి ప్రస్తుతం దేవస్థానం నందు కొండ క్రింద, పైన జరుగుతున్న అభివృద్ధి పనులను మంగళవారం టెక్నికల్ కమిటీ నిపుణులు ఆర్.కొండలరావు ఆధ్వర్యంలో టెక్నికల్ సభ్యులు – సిద్ధార్థ ఇంజనీరింగ్ కాలేజీ, విజయవాడ యొక్క సివిల్ డిపార్ట్మెంట్ డీన్ ప్రొఫెసర్‌లు పాండు రంగా రావు, రమేష్ కుమార్, శేఖర్, చీఫ్ ఇంజినీర్, దేవాదాయ శాఖ స్థపతి పరమేశ్వరప్ప, అధికారుల బృందం ఆలయ కార్యనిర్వాహణాధికారి కె ఎస్ రామారావు, ఆలయ కార్యనిర్వాహక ఇంజినీరింగ్ బృందంతో కలిసి జరుగుచున్న పనులను క్షేత్ర స్థాయిలో పరిశీలించి ఆలయ ఈవో, ఇంజినీరింగ్ బందం వారికి తగు సూచనలు చేశారు.

భద్రత కల్పించాలని ఆర్‌టిసి ఉద్యోగుల నిరసన

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం ఆర్టీసీ డిపో మేనేజర్ నియంతృత్వ వైఖరిపై ఉద్యోగులు తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. డిపో పరిధిలో పనిచేస్తున్న ఉద్యోగులకు భద్రత కల్పించాలని డిమాండ్ చేస్తూ నేషనల్ మజ్దూర్ యూనియన్ నేతలు నిరసన ప్రదర్శనలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో భాగంగా నేతలు మాట్లాడుతూ డిపో మేనేజర్ ఏక పక్షంగా నిర్ణయాలు తీసుకోవడం కారణంగా ఉద్యోగులు, తీవ్ర ఇబ్బందులకు గురవుతున్నారని తెలిపారు. డిపోలో పారిశుధ్యం అమలు చేయడం లేదని ఫలితంగా విష సర్పాలతో భయం గుప్పెట్లో పని చేస్తున్నట్లు ఆవేదన వ్యక్తం చేశారు. డిపో గ్యారేజీ సమస్యలపై అనేకమార్లు మేనేజర్ దృష్టికి తీసుకెళ్లినప్పటికీ స్పందించడం లేదని ఆరోపించారు. ఉద్యోగులకు కార్మికులకు కనీసం గౌరవం ఇవ్వకుండా కించపరిచేలా ప్రవర్తిస్తున్నారంటూ మండిపడ్డారు. చిన్నపాటి కారణాలు చూపించి మెమోలు జారీ చేస్తూ ఉద్యోగులను కార్మికులను మానసిక క్షోభకు గురి చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. బస్సులకు వినియోగించే సామగ్రి అందుబాటులో ఉంచడం లేదన్నారు. ఉద్యోగులు, కార్మికులు డిపోలో ఎదుర్కొంటున్న సమస్యల పరిష్కారం కోరుతూ పలుమార్లు వినతి పత్రాలు సమర్పించినా వాటిని ఉద్దేశపూర్వకంగా బుట్ట దాఖలు చేస్తున్నారని ఆరోపించారు.

డిపో మేనేజర్ ఏకపక్షంగా నిర్ణయాలు తీసుకోవడం కారణంగా ఉద్యోగులు కార్మికులు తీవ్ర మనస్తాపానికి గురవుతున్నారని తెలిపారు. తక్షణమే డిపో మేనేజర్ నియంత్రత్వ పోకడలు మానుకొని ఉద్యోగులు కార్మికులకు ఆమోదయోగ్యమైన నిర్ణయాలు తీసుకోవాలని యూనియన్ నేతలు డిమాండ్ చేశారు. కార్మికుల ఉద్యోగుల పక్షాన సమస్యలు పరిష్కారం కాకపోతే ఉద్యమాన్ని ఉధృతం చేస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ఈ నిరసన ప్రదర్శన లో నేషనల్ మజ్దూర్ యూనియన్ నేతలు ఆర్టీసీ ఉద్యోగులు, కండక్టర్లు ,డ్రైవర్లు మెకానిక్ లు, కార్మికులు పాల్గొన్నారు.

మొక్కల పోషకాలపై అవగాహన

ప్రజాశక్తి- నందిగామ : సేంద్రీయ కర్బనం తో మొక్కలకు పోషకాలు భూమిలో సేంద్రియ కర్బనం పెంచడం ద్వారా మొక్క పోషకాలు గ్రహించగలుగుతుందని జిల్లా వనరుల కేంద్రం విజయవాడ ఏడిఏపి మనీషా తెలిపారు. నందిగామ మండలం ఐతవరం గ్రామంలో రైతుల అవగాహన కార్యక్రమం నిర్వహించారు . ఎడిఎ మనీషా మాట్లాడుతూ పశువులు వానపాములు ఎరువులు, జీలుగ, జనుము, పిల్లి, పెసర వంటి విత్తనాలు వేయడం ద్వారా సేంద్రీయ కర్బనం పెంచుకోవచ్చన్నారు. ఎడి కె.శ్రీనివాస్ మాట్లాడుతూ పత్తిలో గులాబీ రంగు తగ్గించుకోవడానికి సరైన సమయంలో సస్యరక్షణ చర్యలు తీసుకోవాలన్నారు. పురుగుమందులలో వేప నూనె కలపడం వలన గుడ్లు పిల్ల పురుగులుగా మారకుండా నివారించవచ్చు అన్నారు. వరి నాటే ముందు కొనలు తుంచి నాటడం వలన కాండం తొలిచే పురుగు, ఆకు ముడత పురుగు ప్రభావం తగ్గుతుందన్నారు. ముందుగా అధికారులు క్షేత్ర సందర్శన చేసి రైతులకు అవగాహన కల్పించారు. కార్యక్రమంలో అగ్రికల్చరల్ అసిస్టెంట్ లు రైతులు తదితరులు పాల్గొన్నారు.

సబ్సిడీపై విత్తనాలు

ప్రజాశక్తి- నందిగామ : నందిగామ, అనాసాగరం హనుమంతుపాలెం గ్రామాల్లో పశుపోషకులకు సబ్సిడీపై పశు విత్తనాలు పంపిణీ చేస్తున్నట్లు నందిగామ పశువైద్య వైద్యులు డాక్టర్ బి.వెంకట్రావు మంగళవారం నాడు తెలిపారు. నందిగామ పశు వైద్యశాలలో జొన్న రకం విత్తనాలు సిఎస్ హెచ్ 24 ఎంఎఫ్ పశు వైద్యశాలలో ప్రభుత్వం వారి 75 శాతం సబ్సిడీ నందిగామ పశువైద్యశాలలో గడ్డి విత్తనాలు అందుబాటులో కలవని తెలిపారు. పశుపోషకులు వినియోగించుకోవాలని తెలిపారు.

బోధనా పద్ధతులను మెరుగుపర్చుకోవాలి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : అధ్యాపకులు మారుతున్న కాలానుగుణంగా బోధనా పద్ధతులను మెరుగుపరచు కోవాలని ప్రముఖ వ్యక్తిత్వ వికాస నిపుణుడు రోహిత్ నాయర్ అన్నారు. కాకరపర్తి భావనారాయణ కళాశాల ఐక్యూఏసీ, కంప్యూటర్స్ విభాగాలు ఐసీటీ సంస్థ భాగస్వామ్యంతో 'తరగతి గదిలో బోధనా నైపుణ్యాలు' అంశంపై మూడు రోజుల పాటు అధ్యాపకులకు నిర్వహించిన తరగతులు మంగళవారం ముగిశాయి. ఈ సందర్భంగా రోహిత్ నాయర్ మాట్లాడుతూ నూతన సాంకేతిక విప్లవం నేపథ్యంలో విద్యారంగంలోనూ అనేక సాంకేతిక పరిణామాలు చోటు చేసుకుంటున్నాయన్నారు. అదే క్రమంలో బోధనా పద్ధతుల్లోనూ మార్పులు వచ్చాయన్నారు. విద్యార్థులు మరింత సమర్ధవంతమైన బోధనను కోరుకుంటున్నారని చెప్పారు. వారి ఆలోచనలు, నూతన సాంకేతికత విజ్ఞానాలతో కూడిన పద్ధతుల్లో బోధన కొనసాగాలన్నారు. విద్యార్థులను సమర్థవంతంగ తీర్చిదిద్దేందుకు అధ్యాపకులు సైతం నిరంతరం అధ్యయనశీలురుగా ముందుకు సాగాలన్నారు. ఆధునిక ఆవిష్కరణలు, సమకాలిన అంశాలపై పట్టు సాధించినప్పుడే విద్యార్థులకు మెరుగైన బోధనను అందించగలరని వివరించారు. ముగింపు సభకు అధ్యక్షత వహించిన కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ వి.నారాయణరావు మాట్లాడుతూ విద్యార్థులను పూర్తిస్థాయిలో తీర్చిదిద్దేందుకు నిరంతరం పలు కార్యక్రమాలను నిర్వహిస్తున్నామన్నారు. విద్యార్థులతో పాటుగా అధ్యాపకులను సైతం ఉన్నతంగా తీర్చి దిద్దేందుకు ఈ విధమైన తరగతులను సైతం నిర్వహిస్తున్నట్లు వివరించారు. కార్యక్రమాన్ని ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ జి.కృష్ణవేణి, కంప్యూటర్స్ విభాగాధిపతి పి.రవీంద్ర నిర్వహించారు.

జీవో నెంబర్ 117 ను రద్దు చేయాలి

ప్రజాశక్తి - మైలవరం : ప్రాథమిక విద్యకు సరాఘాతంగా మారిన జీవో 117ను వెంటనే రద్దు చేయాలని యుటిఎఫ్ జిల్లా కార్యదర్శి కె.గంగరాజు డిమాండ్ చేశారు. విద్యారంగ సమస్యలపై యుటిఎఫ్ ఇచ్చిన పిలుపుమేరకు మంగళవారం మండల విద్యాశాఖ అధికారికి, తహశీల్దార్, ఎంపిడిఒలకు వినతి పత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా గంగరాజు మాట్లాడుతూ ఒకటి నుంచి ఐదో తరగతి వరకు ప్రాథమిక పాఠశాలలోనే నిర్వహించాలని, ఈ విద్యా సంవత్సరం నుంచి పదో తరగతి విద్యార్థులకు తెలుగు ఆంగ్ల మాధ్యమాలలో పరీక్షలు నిర్వహించాలని, పాఠశాలలకు రావాల్సిన అన్ని గ్రాండ్లు మంజూరు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో యూటీఎఫ్ మండల అధ్యక్షులు మల్లాది తిరుపతిరావు, ప్రధాన కార్యదర్శి వసంతరావు, కోశాధికారి జి.రామకష్ణ, కార్యదర్శులు కె.వరలక్ష్మి విజయలక్ష్మి హుస్సేన్ తదితరులు పాల్గొన్నారు.

వినతిపత్రం ఇస్తున్న యుటిఎఫ్ నాయకులు

బస్సు సర్వీసులు ప్రారంభిస్తున్న ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు

నూతన బస్సు సర్వీసులు ప్రారంభం

ప్రజాశక్తి - తిరువూరు : తిరువూరు ఆర్టీసీ డిపో నుండి రెండు నూతన బస్సు సర్వీసులను ఎంఎల్‌ఎ కొలికపూడి శ్రీనివాసరావు మంగళవారం పచ్చజెండా ఊపి ప్రారంభించారు. ఒకటి హయర్ బస్సు కాగా మరొకటి అర్‌టిసికి చెందిన బస్సు అని డిపో మేనేజర్ ఎ.వేణు తెలిపారు. ఆర్టీసీ బస్సు తిరువూరు నుండి హైదరాబాద్ మియాపూర్‌కు, హయర్ బస్సు మూడు ట్రిప్పులు విజయవాడ సర్వీస్‌గా నడపనున్నట్టు తెలిపారు. ఎంఎల్‌ఎ ఆదేశాల మేరకు గోసవీడు, కొత్తపల్లి గ్రామాలకు స్కూల్ బస్సు సర్వీస్‌గా నడుపుతున్నట్లు పేర్కొన్నారు. ప్రయాణికులు ఇబ్బందులు ఎదుర్కోకుండా మెరుగైన సేవలు అందించాలని ఎంఎల్‌ఎ సూచించినట్లు డిపో మేనేజర్ చెప్పారు.

అక్రమంగా మద్యం తరలిస్తున్న వ్యక్తులు అరెస్టు

ప్రజాశక్తి - ఇబ్రహీంపట్నం : ఇబ్రహీంపట్నం పోలీస్ స్టేషన్ పరిధిలో మద్యం అక్రమంగా తరలిస్తున్న వారిని మంగళవారం అరెస్టు చేశారు. పోలీసులు కథనం ప్రకారం ఎస్ఐ యు.పాపారావు వారి సిబ్బంది ఇబ్రహీంపట్నం రింగ్ సెంటర్ విజయవాడ బస్టాప్ వద్ద వాహన తనిఖీలు చేస్తుండగా మంగళవారం హైదరాబాద్ వైపు నుంచి వస్తున్న టిఎస్ 35 జి 8889 నెంబర్ కలిగిన హుండాయ్ క్రెటా కారులో అక్రమంగా మద్యం తరలిస్తున్న తెలంగాణకు చెందిన వారిని అరెస్టు చేశారు. మెదక్ జిల్లా, కౌడిపల్లి మండలం, కాంచనపల్లి గ్రామానికి చెందిన యాదగిరి, బండిమీది ఎల్లాగౌడ్, మాలావత్ కెష్య, దుంపల రాములు అనువారిని అరెస్టు చేసి వారి వద్ద నుంచి సిగ్నేచర్ అల్ట్రా ప్రీమియం గ్రీన్ విస్కీ 9 సీసాల ను సీజ్ చేసి కేసు నమోదు చేసినట్లు ఇబ్రహీం పట్నం సిఐ ఎం.సత్యనారాయణ తెలిపారు.

ర్యాగింగ్‌కు దూరంగా ఉండాలి

ప్రజాశక్తి - విస్సన్నపేట : విస్సన్నపేట స్థానిక వికాస్ కళాశాలలో డ్రగ్స్‌పై అవగాహన సదస్సు మంగళవారం నిర్వహించారు. వికాస్ బిఇడి కళాశాలలో జరిగిన సదస్సులో మైలవరం ఎసిపి మురళీమోహన్ మాట్లాడారు. స్త్రీలను గౌరవించాలని, ర్యాగింగ్‌లకు దూరంగా ఉండాలని, అసభ్యకర వ్యాఖ్యలు క్రియలు చేయ కూడదని డ్రగ్స్‌కు బానిసై జీవితాలు నాశనం చేసుకోవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో తిరువూరు సిఐ అబ్దుల్ నబీ విస్సన్నపేట ఎస్సై రామకష్ణ వికాస్ కళాశాల కరస్పాండెంట్ నర్సిరెడ్డి విద్యార్థులు పాల్గొన్నారు.

ఎక్స్‌రే యంత్రం ప్రారంభం

ప్రజాశక్తి - నందిగామ : నందిగామ ప్రభుత్వాస్పత్రి బ్లాకులో కొద్ది రోజుల నుంచి ఎక్స్‌రే యంత్రం పనిచేయక రోగులు ఇబ్బంది పడుతున్న విషయం తెలుసుకున్న ఎమ్మెల్యే తంగిరాల సౌమ్య అధికారులతో మాట్లాడి కొత్త ఎక్స్ రే యంత్రాన్ని ఏర్పాటు చేసి మంగళవారం పట్టణ పార్టీ, స్థానికులతో కలిసి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎంఎల్‌ఎ తంగిరాల సౌమ్య మాట్లాడుతూ, ప్రజల ప్రాణాలకు నిలబెట్టే ఆసుపత్రులు ఆలయాలతో సమానం అని అన్నారు. ఈ కార్యక్రమంలో డాక్టర్లు సత్యనారాయణ, బొందలపాటి సీతారావమ్మ, ఆసుపత్రి సిబ్బంది పాల్గొన్నారు.

దుర్గమ్మను దర్శించుకున్న హైకోర్టు న్యాయమూర్తి

ప్రజాశక్తి - వన్‌టౌన్ : శ్రీ దుర్గామల్లేశ్వర స్వామివార్ల దేవస్థానం, ఇంద్రకీలాద్రి దుర్గమ్మను దర్శించుకునేందుకు హై కోర్ట్ న్యాయమూర్తి వి. శ్రీనివాస్ దంపతుల వారు మంగళవారం విచ్చేశారు. ఆలయానికి విచ్చేయగా వీరికి ఆలయ ఈవో కె ఎస్ రామారావు ఆలయ మర్యా దలతో స్వాగతం పలికారు. వేదపం డితులు వేద ఆశీర్వచనం చేయగా ఆలయ ఇఒ శేషవస్త్రం, ప్రసాదం, చిత్రపటం అందజేశారు.